ప్రజాశక్తి

శనివారం 23 డిసెంబరు 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

రాస్తారోకోలు, నిరసనలు

11వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె - పలువురు మద్దతు (వార్తలు లోపలి పేజీల్లో)

మిచిలీపట్నంలో రాస్తారోకో చేస్తున్న అంగన్వాడీలు, నేతలను అరెస్టు చేస్తున్న పోలీసులు (అంతర్‌చిత్రంలో)

విజయవాడలో అంగన్వాడీలకు మద్దతు తెలుపుతున్న ముఠా కార్మికులు (పక్కన)

వరి విత్తన పరిశోధనలకు గ్రహణం !

- ప్రయోగదశలో నిలిచిన చౌడు భూముల్లో వరి వంగడాల రూపకల్పన
- ప్రత్యామ్నాయ భూమిలో సౌకర్యాల కల్పనకు నిర్లక్ష్యం

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

'రాష్ట్రంలో చౌడు భూములకు అనుకూలమైన విత్తనాలు రూపొందించే వరి పరిశోధనలకు గ్రహణం పట్టింది. మచిలీపట్నంలోని వరి పరిశోధనా కేంద్రానికి ప్రత్యామ్నాయంగా కేటాయించిన భూములకు అధికారికంగా జిఒ ఇవ్వడంపైన, మౌలిక సౌకర్యాలు కల్పిండంపైన ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. కనీసం విత్తనాలను నిల్వ చేసే సౌకర్యం లేకపోవడంతో ప్రయోగదశలో నూతనంగా రూపొందించిన వంగడాలు నిరుపయోగంగా మారిపోతున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు లక్షల ఎకరాల చౌడు భూముల్లో వరి సాగవుతోంది. సముద్ర తీర ప్రాంతాల్లో చౌడును తట్టుకుని అధిక దిగుబడులు ఇచ్చే వరి విత్తనాల రూపకల్పనకు ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో 1955లో మచిలీపట్నంలో 26.90 ఎకరాల్లో వ్యవసాయ పరిశోధాన స్థానాన్ని ఏర్పాటు చేశారు. ప్రాంతీయ పరిశోధనా క్షేత్రం శాస్త్రవేత్తలతోపాటు అంతర్జాతీయ వరి పరిశోధనా కేంద్రం ఫిలిప్పైన్స్, భారత వరి పరిశోధనా సంస్థల శాస్త్రవేత్తలు చౌడును తట్టుకునే వరి వంగడాలపై నిరంతరం పరిశోధనలు చేసి హరిత విప్లవానికి ముందే అధిక దిగుబడులు ఇచ్చే ఎసిఎం 1, 2 రకాల వరి విత్తనాలను రూపొందించారు. ఆ తర్వాత చౌడు భూముల పునరుద్ధరణపై పరిశోధనలు సాగాయి. సగటున ఒక్కో విత్తనంపై పరిశోధనలు పూర్తి చేసుకుని రైతులకు అందుబాటులో తీసుకురావడానికి పదేళ్లు పడుతుంది. 22 ఏళ్లలో ఎంసిఎం 100, 103, 109 విత్తనాలను ఈ పరిశోధనా స్థానం అందించింది. ఎంసిఎం 125 చిరు సంచుల దశలో ఉంది. ఇంతటి చరిత్ర ఉన్న ఈ పరిశోధనా క్షేత్రం భూములను మెడికల్ కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. నూతనంగా కేటాయించిన భూముల్లో మౌలిక వసతులు సమకూరకపోవడంతో విత్తన ప్రయోగాలు నిలిచిపోయాయి.

మౌలిక వసతులకు నిధులు శూన్యం

వరి పరిశోధనా క్షేత్రాన్ని మూడేళ్ల క్రితం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఈభూమిని మెడికల్ కళాశాల నిర్మాణానికి కేటాయిస్తూ ఉత్తర్వులిచ్చింది. కోట్లాది రూపాయల విలువైన పరిశోధనా క్షేత్రం కార్యాలయ భవనాలను, విత్తనాలు ఆరబెట్టడానికి నిర్మించిన ప్లాట్‌ఫారాలు, నిల్వకు నిర్మించిన గోడౌన్లు తొలగించి మెడికల్ కళాశాల భవనాలను నిర్మించారు. ప్రత్యామ్నాయంగా వరి పరిశోధనక్షేత్రానికి కృష్ణా యూనివర్సిటీ సమీపంలోని 16 ఎకరాలను జిల్లా అధికారులు కేటాయించారు. ఈభూముల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.5.89 కోట్లు వ్యయం అవుతుందని మూడేళ్ల క్రితం అధికారులు అంచనా వేశారు. కానీ ఇప్పటికీ నిధులు విడుదలకాకపోవడంతో ఈ భూముల్లో పరిశోధనలకు అవకాశం లేకుండా పోయింది.

ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటుతోనే పరిశోధనలు

వ్యవసాయ పరిశోధనా స్థానానికి ప్రస్తుతం కేటాయించిన భూములకు సాగునీరు అందడం లేదు. చుట్టూ ఆక్వా సాగు విస్తరించి ఉండటంతో సమీపంలోని డ్రైన్లు, కాల్వలన్నీ ఉప్పునీటితో నిండిపోయాయి. ఈ ఏడాది ఆరెకరాల్లో పరిశోధనలకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. సాగుచేసిన విత్తనాల నుంచి ఎటువంటి దిగుబడులు రాలేదు. ఈక్రమంలో ఈ భూములకు సాగునీటి సరఫరా చేయడానికి కాల్వ నుంచి ప్రత్యేక పైప్‌లైన్ వేయాల్సి ఉంటుందని వ్యవసాయ పరిశోధనా క్షేత్రం అధికారులు చెబుతున్నారు. మౌలిక వసతులకు అవసరమైన నిధులు కేటాయించడానికి తాత్సారం చేస్తున్న ప్రభుత్వం ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటు చేసి పరిశోధనలకు తిరిగి అవకాశం కల్పిస్తుందా లేదా అనేది చర్చనీయాంశంగా మారింది.

తుపాను బాధిత రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి

కృష్ణాజిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జన్ను రాఘవరావు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : తుపానుకు పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జన్ను రాఘవరావు అధికారులకు సూచించారు. కష్ణాజిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం మచిలీపట్నం కలెక్టరేట్లోని స్పందన మీటింగ్ హాల్లో జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధాన్యానికి కనీస మద్దతు ధరలు లభించేలా చూడాలని, తడిసి రంగుమారిన ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పంట నష్టంపై సర్వే పూర్తయిందని, ప్రాథమిక అంచనాల ప్రకారం 33 శాతానికిపైగా పంట నష్టం జరిగిన వివరాలను సంబంధిత అధికారులు తెలియజేస్తూ జిల్లాలో 81,865 హెక్టార్లలో వరి, 885 హెక్టార్లలో వేరుశనగ, 220 హెక్టార్లలో మొక్కజొన్న, 315 హెక్టార్లలో మినుము, 177 హెక్టార్లలో పత్తి మొత్తం 83,462 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు తెలిపారు. హెక్టారుకు వరి, వేరుశనగ, పత్తి పంటలకు రూ.17 వేలు, మొక్కజొన్న రూ.12,500, మినుము రూ.10 వేల చొప్పున మొత్తం రూ.141.56 కోట్ల మేర రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అవసరమని తెలిపారు. ఉద్యాన పంటలకు సంబంధించి 493.34 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం జరిగిందన్నారు. ఈ రైతులకు రూ.1.20 కోట్ల మేర ఇన్పుట్ సబ్సిడీ అవసరమన్నారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ మాట్లాడుతూ పంట నష్టాలపై ప్రభుత్వానికి ప్రతిపాదన నివేదికలు సమర్పిస్తామని తెలిపారు. తడిసిరంగు మారిన, మొలక వచ్చిన ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని ఇదివరకే ఇచ్చిన ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు శ్రీకాకుళపు నాగేశ్వరరావు, పట్టపు (మిగతా 6లో)

విజయవాడలో జరిగిన నిరసనలో న్యాయవాదులు

(వార్తలు లోపలి పేజీల్లో)

కొనసాగుతున్న న్యాయవాదుల నిరసనలు

బాలోత్సవంలో మట్టిబొమ్మలు చేస్తున్న చిన్నారులు

వార్త 5లో

ఉత్సాహంగా ఉయ్యూరులో బాలోత్సవం

గాయపడి మంచానికే పరిమితమైన రమణను పరామర్శిస్తున్న సిహెచ్.బాబూరావు, దుర్గారావు తదితరులు

గాయపడి మంచానికే పరిమితమైన

భవన నిర్మాణ కార్మికుడికి రూ.10.20 లక్షలు అందజేత

యూనియన్ సాయంతో పంపిణీ చేసిన సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రమాదవశాత్తూ భవనం పైనుండి పడి తీవ్రగాయాలతో నడుము విరిగి మంచానికే పరిమితమైన మీసాల రమణకు, ఆయన కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం, కార్మిక శాఖ అధికారులు ఆర్థిక సహాయం అందజేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. విజయవాడ భానునగర్ 2 లైన్లో నివాసం ఉంటున్న మీసాల రమణను (మిగతా 6లో)

ఘనంగా ఆకాశవాణి విజయవాడ కేంద్రం

అమృతోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆకాశవాణి విజయవాడ కేంద్రం 75 వసంతాల అమతోత్సవ వేడుకలు శుక్రవారం నగరంలోని కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆకాశవాణి ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వసుధా గుప్తా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత డాక్టర్ వసుధా గుప్తా పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 1948వ డిసెంబర్ 1న ఏర్పడిననాటి నుంచి ఆకాశవాణి విజయవాడ కేంద్రంలో వివిధ విభాగాలలో విశేష సేవలు అందించి తమ ప్రతిభాపాటవాలతో జాతీయ స్థాయిలో పురస్కారాలను అందుకొని తద్వారా ఆకాశవాణి కేంద్రానికి విశేష ఖ్యాతిని (మిగతా 6లో)

విజయవాడ అమృతోత్సవంలో ఆకాశవాణి అధికారులు

పేదల సంక్షేమమే జగన్ లక్ష్యం

ప్రజాశక్తి వత్సవాయి : పేదల సంక్షేమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని పెద్దమోదుగుపల్లి సచివాలయం పరిధిలోని చిన్నమోదుగు పల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. అధికారుల సమక్షంలో వారి సమస్యలను సామినేని ఉదయభాను తెలుసుకొని పరిష్కరించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందాలనే ఒక గొప్ప ఆలోచనతో సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా లబ్ధిదారులకే అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అన్నారు.

కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి వీరులపాడు : గిద్దారు మండల కేంద్రంలో కౌలు రైతుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ గ్రామ సచివాలయం అధికారులకు మండల కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మండల సిఐటి యుకార్యదర్శి అహ్మద్‌తో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు మండల కార్యదర్శి చాట్ల రవి మాట్లాడుతూ మండలంలో ఇటీవల తుపాను ప్రభావంతో వరి మొక్కజొన్న మిర్చి పంటలు దెబ్బతిని పూర్తిగా రైతులు నష్టాల్లో ఉన్నారని వారిని ఆదుకోవాలని కోరారు. పంట నమోదు చేయని కారణంగా నష్టపరియం అందదని అధికారులు చెబుతున్నారు పంట నమోదు కార్యక్రమాన్ని గుర్తించ నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో షేక్ బాబు పాల్గొన్నారు.

భీమవరం నూతన సర్పంచ్‌గా మాధురి

ప్రజాశక్తి వత్సవాయి : వత్సవాయి మండలం భీమవరం గ్రామ సర్పంచ్‌గా, ప్రస్తుత వైస్ సర్పంచ్‌గా ఉన్న కారుపటి మాధురికి సర్పంచ్ బాధ్యతలు శుక్రవారం స్వీకరించారు. మండలంలోని, భీమవరం సర్పంచ్‌గా పనిచేస్తున్న భీమాల సుజాత వ్యక్తిగత కారణాలతో తన సర్పంచ్ పదవికి రాజీనామా చేశారు. జిల్లా పంచాయతీ రాజ్ అధికారి వారి ఆదేశానుసారం ప్రస్తుత వైస్ సర్పంచ్‌గా ఉన్న కారుపాటి మాధురిని సర్పంచ్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

భూ యాజమాన్య హక్కుల చట్టం రద్దు చేయాలి

ఆందోళన చేస్తున్న న్యాయవాదులు

జగ్గయ్యపేట: ప్రజల హక్కులను హరించే ఏపీ భూ యాజమాన్య హక్కుల చట్టం 2022 ను తక్షణమే రీకాల్ చేయాలని కోరుతూ శుక్రవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట తహశీల్దార్ ఎం.సూర్యరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ కాంతారావు మాట్లాడుతూ సివిల్ కోర్టు యొక్క పరిధిని తగ్గిస్తూ ప్రజల భూమి యాజమాన్యాన్ని నిర్ణయించే హక్కు ప్రభుత్వం నిర్మించిన అధికారికి అప్పగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మెట్టెల ఆంజనేయులు, జే శ్రీనివాసరావు, కే శ్రీనివాసరావు, మధు, గోనెల వెంకటేశ్వర్లు, గాంధీ, హైకోర్టు న్యాయవాది గండికోట శ్రవణ్, రత్నబాబు వెంకటరావు ప్రసాద్ తదితరులు పాల్గొననున్నారు. **(ప్ర.వి)**

శ్రీ అక్షర స్కూల్లో మ్యాథ్స్ డే

ప్రజాశక్తి కంచికచర్ల : స్థానిక శ్రీ అక్షర ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శుక్రవారం మ్యాథ్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సరీ నుండి 10వ తరగతి చదివే విద్యార్థులు పలు ప్రాజెక్టులు రూపొందించి ప్రవేశ పెట్టారు. గ్రూపులుగా, విడివిడిగా ప్రాజెక్టులు తయారు చేసి ప్రవేశ పెట్టారు. గణితం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ కాసరగడ్డ రామారావు, ప్రిన్సిపాల్ వందన, సిబ్బంది ప్రాజెక్టు లను పరిశీలించారు. విద్యార్థులను అభినందించారు.

ఉచిత వైద్య శిబిరం

జగ్గయ్యపేట : పట్టణంలోని శ్రీ గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ గాయత్రీ కళ్యాణ మండపంలో జరిగే ప్రతి నెల నాలుగో ఆదివారం మెడికల్ క్యాంపు ఈనెల 24న ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించబడును. ఈ యొక్క మెడికల్ క్యాంపులో బీపీ, షుగర్‌కు నెల రోజులకు సరిపడా మందులు కేవలం రూ.100కే ఇవ్వబడును. జగ్గయ్యపేట పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ కొడాలి శ్రీలక్ష్మి, ఖమ్మం వైద్య నిపుణులు డా పి.సుబ్బారావు తమ వైద్య సేవలను అందించనున్నారు. కాబట్టి ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని శ్రీ గాయత్రి బ్రాహ్మణ సంఘం ప్రతినిధి తెలిపారు. ఫోన్ నెంబర్ 9490338616 సంప్రదించగలరు.

రాస్తారోకోలు, నిరసనలు

11వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె - పలువురు మద్దతు

విజయవాడ

జగ్గయ్యపేట

జగ్గయ్యపేట

నందిగామ

మైలవరం

ప్రజాశక్తి - విజయవాడ : అంగన్‌వాడీలు రాస్తారోకో చేశారు. విజయవాడ సిటీతో పాటు ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా విచ్చేసిన వందలాది మంది అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ ధర్నాచౌక్ పక్కనే ఉన్న రహదారిపై పెద్దఎత్తున బైటాయించి, రాస్తా రోకో చేశారు. అనంతరం సమ్మె కొనసాగించారు. తొలత రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో సమ్మెకు మద్దతుగా లెనిన్ సెంటర్‌లో నిరసన తెలిపారు. లెనిన్ సెంటర్ నుంచి ప్రెస్‌క్లబ్ అక్కడి నుంచి ధర్నాచౌక్ వరకు రైతు సంఘాల నేతలు బ్యానర్ చేబూని ర్యాలీగా వెళ్లి ధర్నా చౌక్ వద్ద మద్దతిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి, రైతు సంఘాల సమన్వయ సమితి సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. సమ్మె నుద్దేశించి మాజీ మంత్రి, రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డె శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో మోడీని, రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గద్దెదించితేనే అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్స్ పరిష్కారమవుతాయని, లేనట్లయితే మిరిన్ని సమస్యలు ఉత్పన్నమవుతాయని పేర్కొన్నారు. కె.ప్రభాకర్‌రెడ్డి, రైతుసంఘం (దాసరి భవన్) రాష్ట్ర కార్యదర్శి కెవిబి.ప్రసాద్, తెలుగురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయని ఈ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో అంగన్‌వాడీలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు, రైతు సంఘాల సమన్వయ సమితి సభ్యులు వి కృష్ణయ్య, వై కేశవరావు, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు, రైతు సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, రైతు సంఘం నాయకులు జొన్నా శివశంకర్, ఎఐకెఎం రాష్ట్ర కార్యదర్శి డి హరనాథ్, నాయకులు పాల్గొన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన సమ్మెకు రాష్ట్రంలోని 123 మునిసిపాలిటీలు, నగరాల్లోని వేలాది మంది మునిసిపల్ పారిశుధ్య కార్మికులు అండగా ఉంటారని ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ, అధ్యక్షులు టి గజలక్ష్మి, ట్రెజరర్ జయనీరత్నకుమారి, నాయకులు యల్లారాణి, ఉమాదేవి, ముఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శీతారాములు, మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్, నాయకులు పాల్గొన్నారు. **తిరువూరు :** తిరువూరు బోసు బొమ్మ సెంటర్‌లో శుక్రవారం రోడ్డుపై కూర్చొని నిరసన తెలిపారు. సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్ర ప్రసాద్, మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లు, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం.ఉదయ్ సంఘీభావంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు, పాల్గొన్నారు. **జగ్గయ్యపేట టౌన్:** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె శుక్రవారం 11వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలకు మద్దతుగా రాష్ట్ర సిఐటియు ఉపాధ్యక్షులు పి అజయ్ కుమార్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్సిహెచ్ శ్రీనివాస్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ కమల, జిల్లా కమిటీ సభ్యులు బి రాము, జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ సభ్యులు మద్దతు ప్రకటించారు. అజయ్ కుమార్ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ కాంతారావు, అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు. **మైలవరం :** రాష్ట్ర ప్రభుత్వ తీరుపై 11 రోజులుగా రకరకాల పద్ధతుల్లో నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీలు శుక్రవారం స్థానిక తిరువూరు రోడ్డు జాతీయ రహదారి వంతెన వద్ద రాస్తారోకో నిర్వహించారు. శాంతియుతంగా రాస్తారోకో చేస్తుంటే పోలీసులు రాస్తారోకోని అడ్డుకోవడంతో కొంతసేపు పోలీసులకు సిఐటియు, అంగన్వాడీలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సిపిఎం మండల కార్యదర్శి రావు రమేష్ బాబు సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. **నందిగామ :** అంగన్వాడీ వర్కర్స్‌కు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం నందిగామ గాంధీ సెంటర్‌లో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. గాంధీ సెంటర్ నాలుగు వైపుల ప్రధాన రహదారులు దిగ్బంధం చేసి వాహనాలు రాకపోకలు అడ్డుకున్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ పదకొండు రోజులుగా అంగన్వాడీ వర్కర్స్ శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవటం దుర్మార్గమన్నారు. మంత్రులకు అంగన్వాడీ వర్కర్స్ వాడే యాప్‌లు గురించి తెలియకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్, కౌలు రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి చనువ్వెలు సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సయ్యద్ ఖాసిం, యువజన సంఘం నందిగామ కార్యదర్శి జక్కులూరి రవి వేల్పుల ఏసోబు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. నందిగామ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు సంఘీభావం తెలిపారు. ఆర్.డి.ఓ కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ చేస్తున్న పోరాటానికి ఎస్ఎఫ్ఐ నాయకులు మద్దతు తెలిపారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జి.గోపినాయక్ సంఘీభావం తెలిపారు.

26 నుంచి నిరవధిక సమ్మె: మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి - విజయవాడ : స్థానికంగా మునిసిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నాయకులు నగరపాలక సంస్థ అధికారులను కోరారు. ఈ నెల 26 నుంచి మునిసిపల్ కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్తున్న నేపథ్యంలో స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను యూనియన్ నాయకులు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (జనరల్) కె.శకుంతలకు వినతిపత్రం రూపంలో వివరించారు. ఈ సందర్భంగా యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్, యూనియన్ నాయకులు టి.ప్రవీణ్ మాట్లాడారు. **నందిగామ :** నందిగామ మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం నందిగామ గాంధీ సెంటర్‌లో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు మానవహారం నిర్వహించారు. నందిగామ మున్సిపల్ కార్యాలయం నుండి ప్రదర్శనగా గాంధీ సెంటర్‌కు చేరుకుని నిరసనలు తెలిపారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ డిసెంబర్ 26 నుండి రాష్ట్ర వ్యాప్తంగా పారిశుధ్య కార్మికులు సమ్మె చేస్తున్నారని పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం 26 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడారు. **అజిత్ సింగ్ నగర్ :** 26న జరిగే మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మెకు కార్మికులంతా తరలిరావాలని విఎంసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.తిరుపతమ్మ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆమె రాజీవ్ నగర్ 63వ డివిజన్లో శానిటేషన్ కార్యాలయం దగ్గర కార్మికులతో, స్థానికులతో మాట్లాడారు. **ఇబ్రహీంపట్నం :** కొండపల్లి మున్సిపల్ వర్కర్స్, మచ్చుర్ పాయింట్ వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడారు. పలు డిమాండ్లపై సమ్మె బాట పడుతున్నామని తెలియజేశారు. మున్సిపల్ పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టబోయే సమ్మెకు కొండపల్లి మున్సిపాలిటీ ప్రజానీకం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు దేవుళ్ళ రమణ, సురేష్ పాల్గొన్నారు. **(ప్ర.వి)**

విజయవాడలో వినతిపత్రం ఇస్తూ...

నందిగామలో మానవహారం...

సింగ్‌నగర్‌లో...

ఇబ్రహీంపట్నంలో...

తిరుపతమ్మ ఆలయం చైర్మన్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి వత్సవాయి : శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరణ, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ఆశీస్సులతో పెనుగంచిప్రోలు శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ వారి దేవస్థానం చైర్మన్‌గా నియమితులైన జంగాల శ్రీనివాసరావు (వాసు) నేడు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆలయంలోని చైర్మన్ చాంబర్‌లో వేద పండితుల ఆశీర్వచనాల నడుమ ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం చైర్మన్ మాట్లాడారు.

నేడు 'ఆడుదాం ఆంధ్ర' ర్యాలీ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం ఆడుదాం ఆంధ్ర ర్యాలీ ప్రదర్శన జరుగుతుందని నందిగామ మున్సిపల్ కమిషనర్ డా.ఎస్.జయరాం శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఆడుదాం ఆంధ్ర ర్యాలీ ప్రదర్శనకు పెద సంఖ్య లో క్రీడాకారులు, విద్యార్థులు, యువత, ప్రజలు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. **విస్సన్నపేట :** మండలంలోనీ ఎంఇఒ కార్యాల యంలో శుక్రవారం ఆంధ్ర సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో ఎస్ వెంకటరమణ, ఎంఈఓ సుధాకర్, పిఓపిఆర్డి ఇంచార్జ్ సురేష్, పిడి లు రమేష్, భాస్కర్ మరియు సెక్రెటరీలు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): సమగ్ర శిక్షాలో పని చేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను విద్యా శాఖలో విలీనం చేసి, రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్రశిక్షా కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (జెఎసి) కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగులు కృష్ణాజిల్లా కలెక్టరేట్ ధర్నా చౌక్‌లో చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారానికి మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్షులు పి.పోతురాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు పాదయాత్రలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం తమకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. హామీ ఇచ్చి నాలుగున్నర ఏళ్లు అవుతున్న ఇప్పటి వరకు అమలు చేయలేదని దీంతో సమ్మె చేపట్టాల్సి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి జగన్

సమ్మెలో పాల్గొన్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

మోహన్ రెడ్డి ఉద్యోగులను రెగ్యులర్ చేయండి లేదా కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి నెలా వేతనాలు చెల్లించక పోవడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని స్పష్టం చేశారు. దీంతో కుటుంబాలు అప్పులు చేసుకుని జీవించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. సంఘ ప్రధాన కార్యదర్శి ఎస్.శివనాగరాజు మాట్లాడుతూ గౌరవ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న పార్ట్ టైం విధానాన్ని రద్దు చేసి, ఫుల్ టైం కాంట్రాక్టు విధానాన్ని అమలు చేసి వేతనాలు పెంచాలన్నారు. అలాగే ఔట్సోర్సింగ్ సిబ్బందిని కాంట్రాక్టు పద్ధతిలోని మార్చి మినియం ఆఫ్ టైం స్కేల్ అమలు చేసి, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి ఎం.ప్రశాంతి, నాగార్జున పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

పేద, మధ్యతరగతి ప్రజలపై వైద్య ఖర్చుల భారం పడకుండా ఆరోగ్యశ్రీ అండగా ఉంటుందని ఎంపీపీ యరగొర్ల నగేష్ అన్నారు. వీరవల్లి సచివాలయ పరిధిలో లబ్దిదారులకు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను జెడ్పీటీసీ కొమరవల్లి గంగాభవానితో కలిసి శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ప్రదీప్సన్, మంగతాయారు, పంచాయితీ కార్యదర్శి శ్యామలరావు, గూడవల్లి సుధాకర్, కోడెబోయిన బాబి, మోర్ల ఆంజనేయులు, అత్యూరి బాలాజీ, పండు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-చల్లపల్లి

చల్లపల్లి-పెదకళ్లేపల్లి రోడ్డులో జాతీయ రహదారిపై శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. విజయవాడలో పెళ్లికి వెళ్లి వస్తూ పెదకళ్లేపల్లి గ్రామానికి తిరిగి వెళుతున్న టాటా మ్యాజిక్ వాహనాన్ని మోపిదేవి వైపు వెళుతున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో మ్యాజిక్ వాహనంలో ఇద్దరికి, రోడ్డుపక్కనే బైక్ ఆపి ఉన్న మరో వ్యక్తికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో చల్లపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ప్రాణం తీసిన పొగమంచు

రోడ్డుప్రమాదంలో ఒకరు దుర్మరణం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: పొగమంచు కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. బాపులపాడు మండల పరిధిలో శుక్రవారం జాతీయరహదారిపై జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. తిప్పనగుంట-ఆరుగొలను రహదారిపై జరిగిన ప్రమాదంలో పలువురు తీవ్రగాయాలపాలయ్యారు. వీరవల్లి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... హైదరాబాద్ నుండి రాజమండ్రి వెలుతున్న కారు అతివేగంతో డివైడర్‌ను దాటి విజయవాడ వైపుకు వెలుతున్న కారును ఢీకొంది. ఈ ఘటనలో కారు వెనుకసీటులో కూర్చుని ప్రయాణిస్తున్న కేరళకు చెందిన లాజర్ట్ పి.థామస్ (60) అక్కడికక్కడే మృతిచెందాడు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను తీసుకెళ్లడానికి

వస్తున్న అంబులెన్స్ కూడా ప్రమాదానికి గురి కావడంతో వీరవల్లి ఎస్సై చిరంజీవి ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను వేరే అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు. అరుగొలను రహదారిపై పొంగమంచు కారణంగా కనబడక ఎదురెదురుగా వస్తున్న ఆటోలు ఢీకొన్న ఘటనలో ఫ్యాక్టరీలకు వెళ్లే మహిళలు, కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ ఐదుగురిని విజయవాడ ఆసుపత్రికి తరలించారు. హనుమాన్ జంక్షన్ ఎస్ఐ జనార్ధన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎదుగుదల ఓర్వలేక తప్పుడు కేసులు : శేషబాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ: జనసేన పార్టీలో తన ఎదుగుదలను చూసి ఓర్వలేక కొంతమంది తనపై ఉద్దేశపూర్వకంగానే తప్పుడు కేసులు

పెట్టించి తనను జైలుకు పంపించారని ఆ పార్టీ అవనిగడ్డ మండల అధ్యక్షులు గురువాక శేషబాబు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కుటుంబ సభ్యుల మధ్య జరిగిన చిన్న గొడవను వేరే విధంగా చిత్రీకరించి తనపై తన కార్యకర్తలపై కేసులు పెట్టించారని పేర్కొన్నారు. తనపై ఎవరు ఎన్ని కుట్రలు చేసినా జనసేన పవన్ కళ్యాణ్ వెంటే తన ప్రయాణం అన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత ఆశయాలతో ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలిపెట్టి జనసేన పార్టీలో చేరి ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తూ నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేస్తున్నామన్నారు.

17 నుంచి ఉచిత ప్లాస్టిక్ సర్జరీ క్యాంప్

ప్రజాశక్తి-చల్లపల్లి

పలు రకాల దీర్ఘకాలిక శారీరక సంబంధిత సమస్యలతో బాధపడే వారికి ఉచిత మెగా ప్లాస్టిక్ సర్జరీ క్యాంపులు నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ చల్లపల్లి వి.ఆర్.కె.నగర్ సలహాదారులు తగిరిశ సాంబశివరావు శుక్రవారం తెలిపారు. రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోషల్ రెస్పాన్సిబుల్ మేనేజర్ చాట్రగడ్డ మహేంద్రబాబు పర్యవేక్షణలో హైదరాబాదులోని డాక్టర్ ఈశ్వర్ చంద్ర చారిటబుల్ హాస్పటల్లో జనవరి 17 నుంచి 31 వరకు క్యాంపు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 7680974918, 9848241640 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

బంటుమిల్లిలో...

ఘంటసాలలో...

గణిత దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-బంటుమిల్లి: బంటుమిల్లి సెయింట్ జాన్ స్కూల్లో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత పాఠశాల డైరెక్టర్ సాబుజాన్ హెడ్మాస్టర్ ఝాన్సీ సాబు రామనుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు ల్పంచారు. ఈ సందర్భంగా ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన గణిత నమూనాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు సౌజన్య, లక్ష్మీలత, ధనరాజ్, రవిగోపాల్, శరత్, అనురాధ, సరిత పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** స్థానిక జేఆర్సి విద్యా సంస్థలకు చెందిన విశ్వ భారతి డిగ్రీ కాలేజీలో శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ గణితంలో ప్రతిభ చాటిన విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జేఆర్‌సి కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ పెనుగొండ వెంకటరాజీవ్, ప్రిన్సిపల్ అబ్బులు, విశ్వ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెపన్ రమేష్, అమ్మాని కళాశాల ప్రిన్సిపల్ సుధీర్, విశ్వభారతి డిగ్రీ కళాశాల డైరెక్టర్లు జే తిరుపతిరావు, వి.వి ఎల్ నారాయణరావు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** క్రాంతి హైస్కూల్లో గణితానికి సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మ్యాథ్స్ ప్రాజెక్ట్స్‌ను ప్రదర్శించారు. మ్యాథ్స్ ఎగ్జిబిషన్‌ను పాఠశాల కరస్పాండెంట్ వెనిగళ్ల మురళీమోహన్ ప్రారంభించారు. **ఘంటసాల:** కొడాలి జిల్లా పరిషత్ హైస్కూల్లో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు గణితంపై క్విజ్, వ్యాసరచన, డిబేటింగు పోటీలను నిర్వహించారు. అమెరికాకు చెందిన ప్రవాస భారతీయులు గుమ్మడి వెంకటేశ్వరరావు సహకారంతో సుమారు 22 వేల రూపాయల నగదు బహుమతులు, సర్టిఫికెట్లు, మెడల్స్ అందించినట్లు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జె.మురళీకృష్ణ తెలిపారు. గోగినేనిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు గణిత క్విజ్, వ్యాసరచన, డిబేటింగు పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల గణిత ఉపాధ్యాయిని డి.ఎల్.వి.బిజిలిరాణి ఆర్థిక సహాయంతో బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు అందజేశారు.

యుటిఎఫ్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: సమగ్ర శిక్షలో కాంట్రాక్టు ఉద్యోగులుగా పని చేస్తున్న వారికి గత నాలుగు నెలలుగా జీతాలు అందక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. దీంతో యుటిఎఫ్ మచిలీపట్నం నగర శాఖ, రూరల్ అధ్వర్యంలో మచిలీపట్నం అర్బన్, రూరల్ ఉపాధ్యాయుల ఆర్థిక సహకారంతో సేకరించిన రూ.2 లక్షలను 16 మంది ఎస్ఎస్ఎ ఉద్యోగులకు ఒక్కొక్కరికి రు.12,500 చొప్పున శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు, ఎస్‌పి మనోహర్, జిల్లా అధ్యక్షులు బి కనకారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జె లెనిన్ బాబు, జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజ శ్రీధర్, నగర శాఖ గౌరవ అధ్యక్షులు రఘుకాంత్, అధ్యక్షుడు కె వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి ఓ వి నాగేంద్రరావు, రూరల్ అద్యక్షులు ఏ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నాటక రంగంపై విద్యార్థులు దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విద్యార్థులలో సజనాత్మకత, భావవ్యక్తీకరణ పెంపొందించడానికి నాటకరంగం ఎంతో దోహదపడుతుందని విజయవాడ శ్రీరామ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ హెడ్మాస్టర్, కరస్పాండెంట్ బోని సురేష్ కుమార్ అభిప్రాయపడ్డారు. నగరంలోని స్కూల్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులచే ప్రదర్శించబడుతున్న బాలకార్మిక వ్యవస్థ ఇతివత్తంగా సాగే మంచి (గుణ) పాఠం అనే నాటకం ఈ నెల 25న గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఫైనల్ ప్రదర్శన జరగనుందని వెల్లడించారు. తెలుగురాష్ట్రాలలో ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం నంది నాటకోత్సవాలు నిర్వహిస్తున్న సంగతీ తెలిసిందే. అయితె నంది నాటకోత్సవాలు- 2022 సంవత్సరమునకు గాను విజయవాడ అజిత్ సింగ్ నగర్ లోని శ్రీరామ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన మంచి (గుణ) పాఠం అనే నాటకం మేటిగా నిలిచిన 5 నాటకాలలో ఒకటిగా నిలిచిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంపిక చేసిన ఐదు నాటకాలలో తమ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన నాటకం ఒకటిగా నిలవడం గర్వకారణం అన్నారు. ఈ నాటకానికి డా. పి.వి.యన్. కష్ణ రచించారని, పి. సాయిశంకర్ దర్శకత్వం వహించారనీ చెప్పారు. ఈనెల 25న గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞానమందిరం నందు ఫైనల్ ప్రదర్శన జరగనుందని వెల్లడించారు. బాలకార్మిక వ్యవస్థ ఇతివత్తంగా సాగే ఈ మంచి (గుణ) పాఠం అనే నాటకం విజయం సాధించాలని, అందరూ నాటకాన్ని వీక్షించి విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు.

ఎన్ఎస్ఎంలో ముగిసిన స్వర్ణోత్సవాలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విజయవాడలోని ఎన్ఎస్ఎం పబ్లిక్ స్కూల్ స్వర్ణోత్సవా లు అత్యంత ఘనంగా ముగిశాయి.శుక్రవారం సాయంత్రం పాటశాల ఆవరణలో ముగింపు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. ముగింపు వేడుకలకు సుపీరియర్ జనరల్ బ్రదర్ జాన్ కర్లర్కార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయాలతో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతి ఒక్కరూ గొప్ప లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. విజయవాడ నగరంలో ఎన్.ఎస్.ఎం స్కూల్ స్వర్ణోత్సవాల జరుపుకోవడం అభినందనీయం అని తెలిపారు.స్కూల్ భవిష్యత్తులో మంచి పాఠశాల కావాలని అన్నారు.ఆలాగే విద్యార్థులు కూడా ఉన్నత స్థానంలో వుంది మంచి పనులు చేసి ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ బ్రదర్ రాయప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భవానీ దీక్ష విరమణల పనులు ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, దుర్గమ్మ దేవస్థానం నందు జనవరి 3వ తేదీ నుండి 7 తేదీ వరకు నిర్వహించు భవానీ దీక్ష విరమణలు -2023 పురస్కరించుకొని అమ్మవారి దర్శనార్థం విచ్చేయు భవానీ భక్తుల కొరకు ఏర్పాటు చేయుటలో భాగంగా శుక్రవారం ఆలయ వైదిక కమిటీ వారి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు హోమగుండం పనులు ప్రారంభించారు. అనంతరం దేవస్థానం నందు అమ్మవారి దర్శనం చేసుకొన్న భక్తులకు ప్రతిరోజూ ఉచిత ప్రసాదం వితరణలో భాగంగా చైర్మన్ లడ్డు ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, కార్యనిర్వాహక ఇంజినీర్ లింగం రమ మరియు ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి నాయకుడికి బుద్ధా పరామర్శ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక కెఎల్‌రావు నగర్ 46వ డివిజన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుర్రంకొండకు ఇటీవల కాలు ఫ్రాక్చర్ అవ్వడంతో ఆయనను శుక్రవారం టిడిపి ఉత్తరాంధ్ర ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న పరామర్శించారు. ఆయన వెంట టిడిపి నాయకులు నాగోతి రామారావు, పోతినేడి లోకేష్, హర్షద్ పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలివ్వాలని మంత్రి జోగికి వినతి

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగస్తులకు ప్రతి నెలా 1న జీతాలు, ఉద్యోగుల సంబం ధించిన పి.ఎఫ్ పార్ట్ పేమెంట్, ఫైనల్ పేమెంట్‌లు, సరేండర్ లీవ్స్ బకాయిలు, పి.ఆర్.సి అరియర్స్, తదితర చెల్లింపులు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో అన్ని సమస్యల పరిష్కారం కోరుతూ యుటిఎఫ్ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో ఉద్యమానికి కార్యచరణలో భాగంగా ఎమ్మెల్యేలకు, మంత్రులకి విజ్ఞాపనలు కూడా అందజేయాలని పిలుపు ఇచ్చారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌కు వినతి పత్రం శుక్రవారం ఇబ్రహీంపట్నం మంత్రి నివాసంలో యుటిఎఫ్ యన్‌టిఆర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ సుందరయ్య, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి.రెడ్ స్టార్, ఇబ్రహీం పట్నం మండల ప్రధాన కార్యదర్శి శ్రీ కె. జే.ఆర్మ్ స్ట్రాంగ్ , పి.కృష్ణారావు, ఫరూక్ తదితరులు ఉన్నారు.

పాలకేంద్రాల సందర్శన

ప్రజాశక్తి - తిరువురు : తిరువూరు పాల శీతల కేంద్రం పరిధిలో గల రోలుపడి, సురవరం గ్రామాల్లోని, పాల కేంద్రాలను కష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు పాడి పరిశ్రమ ఎంతో లాభదాయకమన్నారు. దేశంలో కరోనా రోజుల్లో కూడా యువత ఎక్కువమంది పాడి పరిశ్రమ వైపు మొగ్గ చూపారని పేర్కొన్నారు. కష్ణా మిల్క్ యూనియన్ కూడ రైతులు ఆలోచనల అనుగుణంగా గిట్టుబాటు ధర కల్పి స్తూ 10 శాతం పాలకు రూ.80లు చెల్లించేది ఒక కృష్ణా మిల్క్ యూనియన్ మాత్రమేనన్నారు.

రైస్‌మిల్ ప్రారంభం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం తొర్రగుడిపాడు సమీపంలో వైసిపి సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ కోవెలమూడి వెంకటనారాయణ నూతనంగా ఏర్పాటు చేసిన వసంత రైస్ ట్రేడర్స్ (రైస్‌మిల్లు) వేడుకల్లో శుక్రవారం శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ళ చైతన్య కుమార్ (చిన్ని), స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-భవానీపురం: క్రైస్తవ సోదరులకు ఎల్లప్పుడూ అండగా తెలుగుదేశం నిలిచిందని ఆ పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండీ రాకేష్ తెలిపారు. భవానీపురంలో గల గుడ్ హోప్ ప్రార్థన

మందిరం చర్చ్ నందు వన్‌టౌన్ పాస్టర్ ఫెల్లోషిప్ కమిటి ఆధ్వర్యంలో పాస్ ముకిరి మాథ్యూస్ సమక్షంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న తెలుగు దేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండి రాకేష్ క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రిష్టియన్‌లకు గానీ, పాస్టర్‌లకు గానీ టిడిపి ఎప్పుడూ అండగా ఉన్న విషయాన్ని అలాగే క్రిస్టమస్ పండుగకు క్రిస్టమస్ కానుకలను టీడిపి ప్రభుత్వం ఇచ్చిన విషయాన్నీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జాషువా మాథ్యూస్, చక్రవర్తి, కిరణ్, పాస్ మొజెస్ పాల్గొన్నారు.

కామాక్షీ స్వర్ణకార సంఘం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ కామాక్షీ స్వర్ణకార సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా కేశనం భావన్నారాయణ, మందరపు పోతులూరి ఆచారి తిరిగి మరోసారి ఎన్నికయ్యారు. వీరితో పాటు సంఘం కోశాధికారిగా షేక్ సలీం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కటకం మోహన్ మురళి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తాళాబత్తుల భాస్కరరావు, వర్కింగ్ కోశాధికారిగా అవ్వారు శ్రీనివాసరావు (బుల్లెబ్బాయి), గౌరవాధ్యక్షులుగా తాళాబత్తుల అప్పలాచారి, చల్లపల్లి మోహనరరావు ఎన్నికయ్యారు. వీరి పదవీ కాలం మూడేళ్లపాటు వుంటుంది. 2016 నుంచి ఈ కమిటీ సభ్యులనే సంఘం సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకొంటూ వస్తున్నారు. శుక్రవారం వన్‌టౌన్‌లోని మాడపాటి కల్చరల్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులందరిచేత ప్రమాణ స్వీకారం చేయించి వారిని దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా స్వర్ణకార సంఘం పెద్దలు అందే వరదయ్య, లక్కోజు బ్రహ్మం, గోలి వెంకటేశ్వరరావు, యంగళ శ్రీనివాసరావులు మాట్లాడుతూ శ్రీ కామాక్షి స్వర్ణకార సంఘానికి 'కేశనం" మందరపు' సేవలు చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో భావన్నారాయణ, పోతులూరి ఆచారి ఎం.ఎస్.ప్రకాష్, మహ్మద్ యూసుఫ్, కటకం దుర్గారావు, దివి మురళి, పట్నాల సత్యనారాయణ, డోకిపర్తి గోపి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల కేంద్రం శివారు గ్రామం రాఘవాపురం పాలకేంద్రం వద్ద అలవాల వెంకట కష్ణారెడ్డి (పాలబాబు) జ్ఞాపకార్థం విజయవాడ ట్రస్టు ఆసుపత్రి వైద్యులచే శుక్రవారం నాడు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యు.వెంకటరమణ, విజయ మిల్క్ చైర్మన్ చెలసాని ఆంజనేయులు, తిరుమల దేవి, జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కుప్పిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, విజయ మిల్క్ డైరెక్టర్ ఉయ్యూరు అంజిరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చలసాని ఆంజనేయులు

ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి- నందిగామ : ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ నందిగామ కె.వి.ఆర్ కళాశాలలో మహాసభలకు సంబంధించి కరపత్రాలు కె.వి.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ రాయప్ప, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరావు, ఎస్‌ఎఫ్‌ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు జి.గోపి నాయక్ మాట్లాడుతూ ఈ నెల డిసెంబర్ 27, 28, 29 తేదీల్లో కాకినాడలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. వై.సి.పి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మహాసభల్లో రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో ఉన్న సమస్యలను చర్చిస్తామని, 29న జరగబోయే భారీ బహిరంగకు వేలాదిమంది విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

అవినీతిపై దర్యాప్తు చేయాలి

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టి చర్యలు చేపట్టాలని టిడిపి మున్సిపల్ కౌన్సిలర్లు కోరారు. కొండపల్లి కళ్యాణ మండపంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొండపల్లి టిడిపి మున్సిపల్ కౌన్సిలర్లు మాట్లాడుతూ కొండపల్లి మున్సిపాలిటీ 2022కు సంబంధించిన ఆడిటింగ్‌లో మున్సిపాలిటీలో దాదాపుగా రూ.6 నుండి 10 కోట్ల వరకు అవినీతి జరిగినట్లు సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై అధికారులు, స్థానిక శాసన సభ్యులు స్పందించాలని డిమాండ్ చేశారు. అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోకపోతే పోరాటం చేస్తామన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు చిట్టిబాబు, పాల్గొన్నారు.

మానవత్వమే మనందరి మతం

ఇబ్రహీంపట్నం : మతం అంటేనే అభిమతమని, మనందరి అభిమతం మానవత్వం అయినప్పుడే సమాజం సౌభ్రాతృత్వంతో విలసిల్లుతుందని హజరత్ సయ్యద్ షాబుఖారి దర్గా నిత్యాన్న దాన నిర్వాహకులు అల్తాఫ్ బాబా పిలుపునిచ్చారు. కొండపల్లి పట్టణంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం హాజరత్ సయ్యద్ షాబుఖారి బాబా ఆస్థానంలో శుక్రవారం అయ్యప్ప, భవాని దీక్షాపరులకు చద్ది (భోజనం) సమర్పించారు.

జర్నలిస్టు రవీంద్రకు గన్నే పరామర్శ

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : ఇటీవల ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ట్రస్ట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఆర్ టివి రిపోర్ట్ రవీంద్రను టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్నా) శుక్రవారం పరామర్శించారు.

ఘనంగా గణిత శాస్త్రవేత్త జయంతి

ప్రజాశక్తి-గంపలగూడెం: స్థానిక తోటమూలలో ఉన్న జీవి అకాడమీ లో శుక్రవారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అకా డమీ చైర్మన్ వెంపటి గోపీచంద్ మొదటగా, గణిత ఉపాధ్యాయులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి రామానుజన్‌ను ఆదర్శంగా తీసు కోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి శ్రీనివాసరావు,హెచ్ ఓ డి నరెడ్ల కల్పన, ఉపా ధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షలు

ప్రజాశక్తి- నందిగామ : ఆంధ్ర ప్రదేశ్ సమగ్ర శిక్ష కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నందిగామ ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఉద్యోగులు రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. సమగ్ర శిక్ష కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రిలేనిరాహార దీక్షలకు సిఐటియు నాయకులు సంఘీభావం తెలిపారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.అజయ్ కుమార్, సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడారు. సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్, సమగ్ర శిక్ష కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా నాయకులు సిహెచ్.రమేష్ పాల్గొన్నారు. **విజయవాడ :** విద్యా శాఖ – సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైమ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని, మహిళా ఉద్యోగులకు చైల్డ్‌కేర్ సెలవులు ఇవ్వాలని తదితర సమస్యల పరిష్కారం కోరుతూ జెఎసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమగ్ర శిక్షా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (జెఎసి) ఆధ్వర్యంలో విజయవాడ అర్బన్‌తో పాటు ఎన్‌టిఆర్ జిల్లాలోని ఉద్యోగులు శుక్రవారం ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ వెంకటేశ్వరరావు మాట్లాడారు. విజయవాడ అర్బన్, విజయవాడ రూరల్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ (సి.ఆర్.పి.లు) తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రం అందుకుంటున్న శాంతిశ్రీ

కందుల శాంతిశ్రీకి ప్రశంసా పత్రం

ప్రజాశక్తి - కంచికచర్ల : నూజివీడు ఐఐఐటిలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న కంచికచర్లకు చెందిన కందుల శాంతిశ్రీ జాతీయ సెమినార్‌లో పాల్గొని ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ నెల, 20, 21 తేదీల్లో రాజస్థాన్‌లోని కోటా యూనివర్సిటీలో జరిగిన జాతీయ స్థాయి సెమినార్‌లో పాల్గొన్నారు. సెమీ కండక్టర్, నానో మెటీరియల్స్ – ధర్మాలు, అనువర్తనాలు అనే అంశంపై సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఈ సెమినార్‌లో శాంతిశ్రీ ప్రతిభ కనబరిచారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ కెమిస్ట్ లైఫ్ టైం మెంబర్‌గా ఎంపిక చేసినట్లు ప్రొఫెసర్ కందుల వెంకట్రావు శుక్రవారం తెలిపారు. శాంతిశ్రీని నూజివీడు ఐఐఐటి డైరెక్టర్ పివియస్ చంద్రశేఖర్, కో ఆర్డినేటర్ ఫణి, మస్తాన్ తదితరులు అభినందించారు.

క్రిస్మస్ వేడుకలు

జగ్గయ్యపేట : విజ్ఞాన్ హైస్కూల్‌లో సెమి క్రిస్టమస్ వేడుకలు శుక్రవారం అత్యంత ఘనంగా, కన్నుల పండుగగా జరిగాయి. ముఖ్య అతిథిగా స్థానిక కాకాని నగర్ ఎల్‌ఈఎఫ్ పాస్టర్ కె.శ్యాంసన్ హాజరయ్యారు. దైవజనులు కె.శ్యాంసన్ ప్రసంగిస్తూ యేసు తనను తాను తగ్గించుకొని మానవ రూపంలో జన్మించి, లోక రక్షణ కోసం మనుషుల పాపములను క్షమించని తెలిపారు. యేసు ప్రేమ, దయ, కరుణ కు ప్రతిరూపమని, యేసు చూపిన జీవిత విధానాన్ని అవలంబిస్తూ జీవితం సాగింగించాలన్నారు. స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి మాట్లాడారు. **నందిగామ :** నందిగామ జిల్లా పరిషత్ పాఠశా లలో సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనం గా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం పి.విజయలక్ష్మి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. విద్యా ర్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకు న్నాయి.

విద్యుత్ ఛార్జీల పెంపుపై ధర్నా

ప్రజాశక్తి - నందిగామ : విద్యుత్ ఛార్జీలు పెంపునకు నిరసనగా బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. నందిగామ రథం సెంటర్ నుండి విద్యుత్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి అధికారులకు వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య. కోన్వీనర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, రైతు కిసాన్ అధ్యక్షుడు కొత్త సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

రాజేష్‌కు ఎంఎల్‌సి అభినందనలు

ప్రజాశక్తి - కంచికచర్ల : చిలకలూరిపేట వైసిపి ఇన్చార్జి మల్లెల రాజేష్ నాయుడును ఉమ్మడి కష్ణాజిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల వైసిపి అధినేత, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, రాజేష్ నాయుడును చిలకలూరిపేట ఇన్చార్జిగా నియమించిన విషయం తెలిసిందే. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో చిలకలూరిపేట నుండి వైసిపి అభ్యర్థిగా పోటీ చేయనున్నారు.

ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ చీఫ్ ఇంజినీర్ ఓ అండ్ ఎం పి.నవీన్ గౌతమ్ ఆర్ ఓ ప్లాంట్‌ని శుక్రవారం కొండపల్లిలోని దయానంద్ ఆంగ్లో వేదిక పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌ఓ ప్లాంట్‌లో 2 లీటర్లకు 1 లీటర్ నీరు మాత్రమే వస్తుందన్నారు. అనారోగ్యకరమైన కలుషిత నీరు కాకుండా స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఈ ప్లాంట్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. పర్య వేక్షక ఇంజినీర్ సివిల్ ఎన్విరాన్‌మెంట్ సురేష్ బాబు, డిప్యూటీ సెక్రటరీ ఎం.సుశీల, పాల్గొన్నారు.

బహుమతులు సాధించిన విద్యార్థులతో నిర్వాహకులు

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి బొడ్డు నాగేశ్వరరావు

ఉత్సాహంగా ఉయ్యూరు బాలోత్సవం

ప్రజాశక్తి ఉయ్యూరు : విద్యార్థిని విద్యార్థులు ఒత్తిడితో కష్టపడి కాకుండా ఇష్టపడి చదివే వాతావరణం కావాలని వారి అభిరుచులను ఆసక్తులను సజనను జ్ఞాన తష్ణను ప్రోత్సహించే పరిస్థితులు ఉండాలని శ్రీనివాస విద్యాసంస్థల డైరెక్టర్ పరుచూరి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ద్వితీయ ఉయ్యూరు బాలోత్సవం 2023 నాగళ్ళ రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శ్రీనివాస విద్యాసంస్థల ప్రాంగణంలో జరిగింది. తొలుత బాలోత్సవ కమిటీ నిర్వాహకులు డాక్టర్ పి చంద్రశేఖరరావు జాతీయ జెండా ఆవిష్కరించి బాలోత్సవ పిల్లల పండుగను ప్రారంభించారు. బాల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కాగిత గోపాలకష్ణ అధ్యక్షత వహించిన సభలో మాజీ ఎంఎల్‌సి బొడ్డు నాగేశ్వరరావు, శ్రీనివాసా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ జక్కా గోవర్ధన్ రావులు మాట్లాడుతూ నేడు గణిత శాస్త్ర దినోత్సవం రోజున బాలోత్సవాల పిల్లల పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. బాలబాలికలకు కథ చెబుదాం, ఊ కొడతారా, వక్తృత్వ, పద్యం-భావం, మెమొరీ టెస్ట్, చిత్రలేఖనం, కోలాటం, దేశభక్తి గీతాలాపన, క్లాసికల్ డాన్స్, జానపద నృత్యం, విచిత్ర వేషధారణ, ఫ్యాన్సీ డ్రెస్, మట్టితో బొమ్మలు, కథా రచన, మ్యాప్ పాయింట్, స్పెల్ బిలలో పోటీలు నిర్వహించారు. ప్రాంగణంలో ఏపీజే అబ్దుల్ కలాం, లతా మంగేష్కర్, నటశేఖర సూపర్ స్టార్ కష్ణ, శ్రీకష్ణదేవరాయ యుద్ధ నౌక గద్దర్ వేదికలను ఏర్పాటు చేశారు. విజేతలకు మాజీ ఎంఎల్‌సి బొడ్డు నాగేశ్వరరావు, నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల ఉత్సవ కమిటీ కార్యదర్శి కె విశ్వమోహన్, కమిటీ ఆఫీస్ బేరర్స్ వి ఎస్ మూర్తి, పి మల్లేశ్వరరావు, అబ్దుల్ హబీబ్, మురళీధర్, సాగర్ల ప్రసాదరావు, దండమూడి బాలకృష్ణ, సాంబిరెడ్డి, విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు కె శివ నాగేంద్రం, ఎస్కే ఇస్మాయిల్ ఎన్ గోపాల్ బి రాజేష్ వీరమాచనేని జ్యోతి బి కీర్తి బి వేణుకుమారి యుటిఎఫ్ నాయకులు పీవీ రమణ, హసన్, తోట్లవల్లూరు, పమిడిముక్కల, ఉయ్యూరు, మండలాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రదర్శనలు

న్యాయవాదుల దీక్షలకు పలువురు సంఘీబావం

ప్రజాశక్తి కలక్టరేట్(కష్ణా) : ప్రజా వ్యతిరేక కొత్త చట్టం తక్షణమే రద్దు చేయాలనీ మచిలీపట్నం జిల్లా కోర్టు ఎదుట మహిళా న్యాయ వాదులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు మాజీ మాజీ ఉప సభా పతి బూరగడ్డ వేదవ్యాస్, మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వి.సంజీవ రెడ్డిలు సంఘీబావం తెలిపారు. ఈ దీక్షలలో న్యాయ వాదులు పసుమర్తి సూర్య ప్రకాశరావు, హనుమంతరావు,శ్యామ్ ప్రసాద్, సాక్షి శశిశ్రీ , వై.కిరణ్, మారుతి శైలేష్, గండేపల్లి. శ్రీనివాసరావు, గరిమెళ్ళ ప్రభాకర్,ప్రకాష్, ,నాగ శ్రీనివాస్, నరసింహ మూర్తి లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** చీకటి చట్టాన్ని వెనక్కు తీసుకోవాలని గుడివాడ న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారం 5వ రోజుకు చేరుకుంది. స్థానిక ఏలూరు రోడ్ లోని కోర్టు సముదాయముల ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్షలో డి సత్యనారాయణ, ఏ హేమంత్ కుమార్, సిహెచ్ సాయి గణేష్, దుక్కిపాటి రాధాకష్ణమూర్తి, జి ఎన్ హెచ్ తిరుమలరావు, ఎం శివప్రసాద్, ఏ అరవింద్ సాయి, షేక్ రఫీలు పాల్గొని నిరసన తెలియజేశారు.

మచిలీపట్నంలో...

గుడివాడలో...

కమ్యూనిటీ హాలు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : అన్ని వర్గాల, కుల మతాలకు అతీతంగా అభి వద్దే ప్రధానంగా ముందుకు సాగుతున్న నాయకుడు మ్మెల్యే వంశీ అని ఎంపీపీ గణేష్ అన్నారు. కొత్త మల్లవల్లిలో ఎమ్మెల్యే వంశీ సహకారంతో ఎంపీ వల్లభనేని బాలశౌరి మంజూరు చేసిన 15లక్షల నిధులతో నిర్మిస్తున్న షాదీఖానాకు శుక్రవారం ఎంపీపీ నగేష్, మండల కో-ఆప్షన్ సభ్యుడు షేక్అనీషాతో కలసి శంకుస్థాపన చేశారు. ముస్లిం సోదరులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంలో ఎమ్మెల్యే చేస్తున్న కషి నిరుపమానమని మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ మీర్జావలి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ నాటక రంగా అకాడమీ డైరెక్టర్ నక్క గాంధీ, కన్వీనర్ అవిర్నేని శేషగిరిరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, సర్పంచ్ కట్టుబోయిన నాగమణి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు సుంకర సుభాస్ చంద్రబోస్,ఎంపీటీసీ వెంకటనారాయణ పాల్గొన్నారు.

కౌలు రైతులను ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి-మొవ్వ: మిచౌంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన కౌలు రైతులను ఉదారంగా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌలు రైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శి శీలం నారాయణరావు నేతృత్వంలో తహశీల్దార్ సి.హెచ్. వీరాంజనేయ ప్రసాద్‌కు శుక్రవారం వినతిపత్రం అందించారు. వాస్తవ సాగుదారులైన కౌలు రైతులను గుర్తించి పంట నష్టపరిహారం, భీమా అందించాలని, ఎకరాకు 25వేల రూపాయిల పరిహారం అందించాలని, 22 శాతం వరకు తేమ శాతాన్ని సడలించి కొనుగోలు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. తొలుత మొలకలు వచ్చిన వరి పనలను స్థానిక కౌలు రైతులతో కలిసి నారాయణరావు పరిశీలించారు.

మొలకెత్తిన వరిపనలను పరిశీలిస్తున్న దృశ్యం

ఆగని స్పా సెంటర్ల చీకటి వ్యాపారం

పక్కా సమాచారంతో పోలీసుల దాడులు

రెండు సెంటర్లు సీజ్, పోలీసుల అదుపులో 15 మంది

రిస్క్యూ హోమ్‌కు 17 మంది మహిళలు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

విజయవాడ నగరంలో స్పా సెంటర్ల ముసుగులో జరుగుతున్న చీకటి వ్యాపారం ఆగడం లేదు. గుట్టుచప్పుడు కాకుండా చీకటి కార్యకలాపాలను కొనసాగుస్తూనే ఉన్నారు. స్పా సెంటర్లు, మసాజ్ కేంద్రాలు, బ్యూటీ పార్లర్ల ముసుగులో చట్టవ్యతిరేక కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. పోలీసులు ఎన్ని కఠిన చర్యలు చేపట్టినప్పటికీ మూడో కంటికి తెలియకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఢిల్లీ, నోయిడా, గుర్‌గావ్‌తోపాటు ఇతర ఉత్తరాధి రాష్ట్రాలు, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ నుంచి కూడా యువతులను తెప్పించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. విజయవాడ పటమట పరిధిలో రెండు స్పా సెంటర్లపై సెంట్రల్ జోన్ పోలీసులు దాడులు నిర్వహించడంతో చీకటి దందా మరోసారి వెలుగులోకి వచ్చింది. రెండు రోజుల క్రితం జరిపిన ఈ దాడిలో దాదాపు 15 మందిని అదుపులోకి తీసుకొన్నారు. వీరి వద్ద నుంచి మొబైల్ ఫోన్లు, నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో నిర్వాహకులైన మేనేజర్లు, సూపర్‌వైజర్లు, కస్టమర్లు ఉన్నారు. వీరిలో ఐదుగురు నిర్వాహకులు ఉండగా 10 మంది వరకు కస్టమర్లు ఉన్నారు. స్పా సెంటర్ల మాటున వ్యభిచారం నిర్వహిస్తున్నారనే ఆరోపణల ఆధారంగా నిందితులపై అనైతిక రవాణా (నివారణ) చట్టం (ఐటిపిఏ) 1956 కింద కేసు నమోదు చేసి బుధవారం కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసు వర్గాలు తెలిపారు. వీరితోపాటు దాదాపు 17 మంది మహిళలను రక్షించారు. బాధితుల్లో ఢిల్లీ, గుర్‌గావ్, నోయిడాతోపాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన మహిళలు కూడా ఉన్నట్లు గుర్తించారు. వీరిని రిస్క్యూ హోమ్‌కు తరలించారు. మరోవైపు విశాఖపట్నానికి చెందిన ఓ జంట స్పా సెంటర్లు నడుపుతున్నారనే సమాచారంతో పోలీసులు నిఘా పెట్టారు. పక్కా సమాచారం రాబట్టిన పోలీసులు ఆన్‌లైన్ ఆధారంగా సెక్స్ రాకెట్ నడుపుతున్నట్లు పోలీసులు నిర్ధారణకు రావడంతో దాడులు చేపట్టారు. అయితే అక్రమ వ్యాపారం చేస్తున్న మరికొందరు పరారీలో ఉన్నారని పోలీసులు చెబుతున్నారు. సెంట్రల్ జోన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) పి.భాస్కర్‌రావు నేతత్వంలో ఈ దాడులు నిర్వహించారు. మాచవరం, పటమట, గుణదల పోలీసుల బందాలు స్పాలలో తనిఖీలు చేపట్టారు. అయితే స్పా సెంటర్లు, మసాజ్ కేంద్రాలు, బ్యూటీ ప్యార్లర్ల నిర్వహణకు సంబంధిత ప్రభుత్వ శాఖల నుంచి అనుమతులు పొందాల్సి ఉంటుంది. మునిసిపల్ కార్పొరేషన్‌తోపాటు లేబర్, పోలీసు తదితర శాఖలకు దరఖాస్తులు చేసుకోవలసి ఉంటుంది. అంతేకాకుండా ఈ రకమైన కేంద్రాలకు భవనాలను అద్దెకిచ్చే యజమానులు కూడా వాటిని పరిశీలించాల్సి ఉంటుంది. ఆతర్వాతనే ఆ సెంటర్లను నిర్వహించుకునేందుకు అవకాశం ఉంటుంది. కానీ ఈ దఫా దాడి చేసిన రెండు స్పా సెంటర్లకు సరైన అనుమతి పత్రాలు కూడా లేవని తెలిసింది. వారు నిబంధలను అతిక్రమించి సెంటర్లను నిర్వహిస్తుండంతోపాటు యథేచ్ఛగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుండటం గమనార్హం.



వ్యాయామ విన్యాసాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

అందరికీ వ్యాయామం తప్పనిసరి

- జాతీయ యోగా శిక్షకులు శిరీష

ప్రజాశక్తి-విజయవాడ : ప్రతిఒక్కరూ వ్యాయామాన్ని తప్పనిసరిగా చేయాలని జాతీయ యోగా శిక్షకులు శిరీష తెలిపారు. సత్యనారాయణపురంలోని భాష్యం విద్యాసంస్థలో విద్యార్థులు వారి తల్లిదండ్రులకు వ్యాయామంపై ఇటీవల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ.. వ్యాయామం చేయడం వల్ల శారీరకంగా, ధృడంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. వ్యాయామం చేయడం వల్ల జ్ఞాపకశక్తి, ఆలోచనాశక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌ఇఒ అరుణ, ప్రధానోపాధ్యాయులు భార్గవి, ఉపాధ్యాయులు సుధ, శ్రావణ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శిరీషను సన్మానిస్తున్న అరుణ, భార్గవి

మొదటిపేజీ తరువాయి

భవన నిర్మాణ కార్మికుడికి రూ.10.20 లక్షలు అందజేత

శుక్రవారం ఆయన పరామర్శించారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ద్వారా బాధితుడి కుటుంబానికి రూ.10.20 లక్షల సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ దుర్గాపురంలో రమణ భవనం నిర్మాణ పని చేస్తూ ప్రమాదవశాత్తూ భవనం పై నుండి పడిపోయి తీవ్ర గాయాలతో విజయవాడ ప్రభుత్వాస్పత్రి చికిత్స పొందాడని తెలిపారు. కానీ శాశ్వతంగా పనిచేయలేని స్థితిలో ఇంటి వద్ద మంచానికి పరిమితమయ్యాడని తెలిపారు. అయితే భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నుండి నయా పైసా క్షతగాత్రుడికి అందలేదన్నారు. ప్రభుత్వం, కార్మిక శాఖ పట్టించుకోలేదన్నారు. కార్మిక కుటుంబానికి అండగా యూనియన్ నిలిచి పోరాడిందన్నారు. యజమానులతో చర్చించిందన్నారు. భవన యజమాని ,మేస్త్రి ఆర్థిక సహాయం ఇవ్వటానికి అంగీకరించారని తెలిపారు. ప్రభుత్వం మాత్రం బాధితులను ఆదుకోవడానికి ముందుకు రాకపోగా, రూ. 1200 కోట్లను సంక్షేమ నిధిని దొడ్డి దారిలో మళ్లించి ఖజానాలో వేసుకుందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి ఎటువంటి సాయం అందడంలేదన్నారు. రమణ కుటుంబానికి న్యాయం చేయాలని, మెరుగైన వైద్య సౌకర్యం అందజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబానికి తాము పూర్తి అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు, బిల్డింగ్ యూనియన్ సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి బి.గోవిందు, యూనియన్ నాయకులు యం.బాబురావు, జి.గోవిందు, శ్రీనివాస్, సత్యనారాయణ,(శీను, హరిబాబు, స్థానిక సిపిఎం నాయకులు కష్ణమూర్తి, ఎస్‌కె ఆషా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆకాశవాణి విజయవాడ కేంద్రం అమృతోత్సవ వేడుకలు

సముపార్జించిన పలువురు విశ్రాంత ఉద్యోగులను డాక్టర్ వసుధ గుప్తా, ఆకాశవాణి విజయవాడ కేంద్రం ఇంజనీరింగ్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎం.సోమేశ్వరావు ఘనంగా సన్మానించారు. వీరిలో ప్రముఖ వయోలిన్ విద్వాంసులు అన్నవరపు రామస్వామి, కర్ణాటక గాత్ర సంగీత కళాకారులు మల్లాది సూరిబాబు, అనౌసర్లు డాక్టర్ బి జయప్రకాష్, ఎస్బి శ్రీరామ్ మూర్తి, కలగా కష్ణ మోహన్, కె. విజయ కుమారి, మాడుగుల రామకష్ణ, పన్నాల సుబ్రహ్మణ్యం భట్టు, ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ లు పులగూర విజయ్ కుమార్, ఎం కష్ణకుమారి తదితరులు ఉన్నారు. ఆకాశవాణి విజయవాడ కేంద్రం అమతోత్సవ వేడుకలను జరుపుకోవడంపై ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వసుధా గుప్త హర్షం వ్యక్తంచేశారు. యడవల్లి శ్రీదేవి బందం బుర్రకథ, ఎ. వెంకట్ శిష్యబందం కూచిపూడి నత్యం విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆకాశవాణి విజయవాడ, విశాఖపట్నం కేంద్రాల ఇంజనీరింగ్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎం.సోమేశ్వరావు, సి.సుబ్బారావు, విజయవాడ కేంద్రం కార్యక్రమాల విభాగాధిపతి బి. వెంకటేశ్వర్లు, వార్తా విభాగాధిపతి శ్రీ సాయి వెంపాటి, విజయవాడ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ జాయింట్ డైరెక్టర్ పి రత్నాకర్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ హలికెరీ, దూరదర్శన్ ప్రాంతీయ వార్తా విభాగాధిపతి డాక్టర్ జి కొండలరావు, ఆకాశవాణి విజయవాడ కేంద్రం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తుపాను బాధిత రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి

శ్రీనివాసరావు, పెన్నేరు ప్రభాకరరావు, పెరుమాళ్ల, గుడిపూడి వేణుబాబు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.పద్మావతి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఇన్చార్జి డి.రాజు, వ్యవసాయ శాస్త్రవేత్త గిరిజారాణి, జిల్లా పశుసంవర్ధక అధికారి శ్రీనివాసరావు, ఎల్‌డి ఎం జయవర్ధన్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **BURLE VENKATA NAGA DURGA SAI PRIYA, (Old Name),** Resident of D.No. 76-14-92A, 1st Line, Opp. Netaji High School, Bhavanipuram, Vijayawada, NTR District, AP-520012. My Name has been changed to **KOLIPAKULA SAI PRIYA (New Name),** Here after my name is known as **KOLIPAKULA SAI PRIYA**.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి : తిరువూరు
I.A. No. 236/21 in OS No. 127/2021

బిట్వీన్ :
మొదుగు భరత్‌తేజ
మొదుగు హర్షతేజ ... పిటీషనర్స్
అండ్
కొంగల కోటయ్య మరియు 17 మంది... రెస్పాండెంట్స్
టు :
R6 :మొదుగు విజయమ్మ W/o పెద్ద ఆనందరావు
R7 :మొదుగు ఉమారాణి S/o పెద్ద ఆనందరావు
R8 :మొదుగు సుభాషిణి D/o పెద్ద ఆనందరావు
(R/o R6 to R8 2/27, Back side of Chinaravuri Church, Chinnaravuru, Tenali, Guntur District)

పైన చూపిన కోర్టులో పై నెంబరు పిటీషనర్లు R6 to R8 అయిన మీకు శ్రీ కోర్టువారు అనేకసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నారు. కావున శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం పై నెంబరు కేసు ది.08-01-2024వ తేదీకి వాయిదా వుండిఉన్నది. కావున ఆ రోజున మీరు స్వయంగా కాని, మీ న్యాయవాది గారి ద్వారా గానీ పై కోర్టునందు ఉదయం 10-30 గం॥లకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం)
వాయిదా : 08-01-2024

అనంతబాబు కూరపాటి
పోలిశెట్టి శాంతారామ్,
అడ్వకేట్స్,
వించిపేట, విజయవాడ-1
సెల్ : 98484 58237, 9866224410

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి : తిరువూరు
OS No. 127/2021

బిట్వీన్ :
మొదుగు భరత్‌తేజ
మొదుగు హర్షతేజ ... వాదులు
అండ్
కొంగల కోటయ్య మరియు 4 మంది... ప్రతివాదులు
టు :
D6 :మొదుగు విజయమ్మ W/o పెద్ద ఆనందరావు
D7 :మొదుగు ఉమారాణి S/o పెద్ద ఆనందరావు
D8 :మొదుగు సుభాషిణి D/o పెద్ద ఆనందరావు
(R/o D6 to D8 2/27, Back side of Chinaravuri Church, Chinnaravuru, Tenali, Guntur District)

పైన చూపిన కోర్టులో పై నెంబరు దావాలో D6 to D8 అయిన మీకు శ్రీ కోర్టువారు అనేకసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నారు. కావున శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం పై నెంబరు కేసు ది.08-01-2024వ తేదీకి వాయిదా వుండిఉన్నది. కావున ఆ రోజున మీరు స్వయంగా కాని, మీ న్యాయవాది గారి ద్వారా గానీ పై కోర్టునందు ఉదయం 10-30 గం॥లకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం)
వాయిదా : 08-01-2024

అనంతబాబు కూరపాటి
పోలిశెట్టి శాంతారామ్,
అడ్వకేట్స్,
వించిపేట, విజయవాడ-1
సెల్ : 98484 58237, 9866224410

PUBLICATION NOTICE FOR NEWS PAPER

It is proposed to take up Road widening from Benz Circle to NTR Circle or located in Revenue Ward No.11, Block No.32, NTS.No.1672, Door No. 40-1-88/A situated at M G Road (Bandar Road), Patamata, Vijayawada East Mandal, NTR District through extending TDR.
For further details, please visit notice board / VVebsite of the Vijayawada Municipal Corporation.

Chief City Planner & Convenor,
TDR Scrutiny Committee,
Municipal Corporation, Vijayawada.

సర్టిఫికెట్స్ పోయినవి

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం మునగచర్ల గ్రామ కాపురస్థులు గంటా దుర్గా ప్రసాద్ తండ్రి సోమశేఖర రావు చెందిన **SSC, INTERMEDIATE, B.Tech, PC, CMM** సర్టిఫికెట్స్ పోయినవి. జిరాక్స్ నిమిత్తము డిసెంబర్ 18వ తేదీన నందిగామ గాంధీ సెంటర్ కు బైక్ పై వెళ్లుచుండగా మార్గ మధ్యలో సర్టిఫికెట్స్ పోయినవి. సదరు సర్టిఫికెట్స్ దొరికిన వారు సెల్ నెం. 9581212462కు ఫోన్ చేసి అందజేయ గలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

ప్రకటన
మహారాజశ్రీ మూడవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు : విజయవాడ
ఐ.ఎ.నెం.90/2023 ఇన్ ఓ.యస్.నెం.78/2023

బిట్వీన్:
రామిశెట్టి సాయిలీల మరియు 2 : ఇతరులు
...పిటిషనర్లు
అండ్
రామిశెట్టి లక్షణరావు మరియు 3 ఇతరులు
...రెస్పాండెంట్లు
టు :
రెస్పాండెంట్ నెం.3/డిఫెండెంటు నెం.3:-
రామిశెట్టి యశోద కృష్ణ, తండ్రి (లేటు) శేషగిరిరావు, ఏడు పంపుల సెంటర్, ఆర్.ఓ. వాటర్‌ప్లాంట్ ఎదురుగా, కొండపల్లి, కొండపల్లి పోస్టు, ఎన్.టి.ఆర్ జిల్లా.

పై నెంబరు దావా 78/2023 లో మరియు ఆ దావాలోని ఐ.ఎ.నెం.90/2023 లో శ్రీకోర్టువారు మీకు నోటీసులు జారీ చేయగా మీరు తీసుకోనందున శ్రీ కోర్టువారు ప్రజాశక్తి పేపరులో ప్రచురించి నోటీసులు జారీ చేయవలసినదిగా ది.12-12-2023 న ఉత్తర్వులు జారీచేసి ది.12-01-2024 కు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వయంగా గాని లేక న్యాయవాది ద్వారా గాని ఉదయం 10-30 ని॥లకు పై కోర్టువారి ఎదుట హాజరయి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యెడల శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది:12-01-2024

ఇట్లు
వై.వి.హనుమంతరావు, న్యాయవాది,
కస్తూరిభాయిపేట, విజయవాడ-10,
సెల్.నెం.9866226486.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి : తిరువూరు
I.A. No. 718/22 in OS No. 127/2021

బిట్వీన్ :
మొదుగు భరత్‌తేజ
మొదుగు హర్షతేజ ... పిటీషనర్స్
అండ్
కొంగల కోటయ్య మరియు 17 మంది... రెస్పాండెంట్స్
టు :
R6 :మొదుగు విజయమ్మ W/o పెద్ద ఆనందరావు
R7 :మొదుగు ఉమారాణి S/o పెద్ద ఆనందరావు
R8 :మొదుగు సుభాషిణి D/o పెద్ద ఆనందరావు
(R6 to R8 వారివి ఒకటే అడ్రస్ అయిన చిన్నరావూరి చర్చి వెనుకవైపు, చిన్నరావూరు, తెనాలి, గుంటూరు జిల్లా.
R11 : చేపల వీరమ్మ W/o రాములు, R/o Opp. St. Anns School, Madhira Road, Old Tiruvuru, Tiruvuru, Krishna District.
R13 : వేశిపోగు విజయకుమారి W/o ఆనందరావు, R/o Water Tank Backside Road, Old RTC Depot Road, Chinaravuru, Tenali, Guntur Dist.
R14 : మొదుగు ఎలమంద S/o లేట్ గోపయ్య, 18-6-37, 4th Lane, Kedareswara Peta, Vijayawada.
R15 : కొత్తపల్లి కృష్ణయ్య S/o నాగయ్య, R/o చెరువు ఎదురు, హరిజనవాడ, ఎస్‌సి కాలనీ, యర్రమాడు గ్రామం, తిరువూరు, కృష్ణాజిల్లా.
R16 : మొదుగు దానమ్మ W/o లేట్ చిన్న ఆనందరావు R/o ASM చర్చి వెనుక వైపు, పాత తిరువూరు, తిరువూరు, కృష్ణాజిల్లా.

పై నెంబరు పిటీషన్‌లో D6 to D8, 11, 13, 14, 15, 16 అయిన మీకు శ్రీ కోర్టువారు అనేకసార్లు సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నారు. కావున శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం ఈ పబ్లికేషన్ ద్వారా తెలియజేయునది ఏమనగా పై నెంబరు దావా ది. 8-1-2024వ తేదీన వాయిదా అయివ్నుది. కావున మీరు ఆ రోజున స్వయంగా గానీ, మీ న్యాయవాది ద్వారా గానీ పైతెలిపిన కేసునందు ఉదయం 10-30 గం.లకు హాజరై మీ ఆక్షేపణలను తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం)
వాయిదా : 08-01-2024

అనంతబాబు కూరపాటి
పోలిశెట్టి శాంతారామ్,
అడ్వకేట్స్,
వించిపేట, విజయవాడ-1
సెల్ : 98484 58237, 9866224410

రాస్తారోకోలు...అరెస్టులు

- మచిలీపట్నంలో అంగన్‌వాడీలు, ప్రజాసంఘాల నాయకుల అరెస్ట్, విడుదల

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఈడ్చివేతలు, పిడి గుద్దులు ,అరెస్టులతో అంగన్వాడి కార్యకర్తలు నిర్వహించిన రాసారోకో మచిలీపట్నంలో ఉద్రిక్తతల నడుమ సాగింది. రాస్తారోకోలో సిఐటి యు, నాయకులు పట్ల ఆర్‌పేట సిఐ వ్యవహరించిన తీరును వారు తీవ్రంగా ఖండించారు. రాస్తారోకోకు సంఘీ భావం తెలపటానికి వచ్చిన సిఐటియు నాయకులను ఆర్ పేట సీఐ నేతత్వంలో ఆయన ఆదేశానికి పోలీసులు నాయకులను నిర్ధాక్షణ్యంగా ఇచ్చుకుంటూ ఆటోలో పడేశారు. ఆటోలు ఎక్కించే టప్పుడు సీఐ వెనుక నుండి పిడుగులు గుద్దినట్టు నాయకులు చెప్తున్నారు. అలాగే అంగన్వాడి కార్యకర్తల మచిలీపట్నం ప్రాజెక్ట్ కార్యదర్శి పి రెజీనా రాణి కూడా అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు. నాయకులు పట్ల సీఐ వ్యవహరించిన తీరును వారు తీవ్రంగా ఖండించారు. సీఐ తీరుపై ఉన్నతాధి కారులకు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ అంగన్ వాడి కార్యకర్తలు శుక్రవారం మచిలీ పట్నం విజయవాడ జాతీయ రహదారి పై రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వ తీరును ఎండగడుతూ నినదించారు. అనంతరం సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రమా దేవి మాట్లాడారు. అనంతరం యదావిధిగా కలక్టరేట్ ధర్నా చౌక్ కు చేరుకుని సమ్మె ను కొనసాగించారు. ఈ సమ్మె లో, లక్ష్మి, అంజలి, విజయశ్రీ , సీతారత్నం, రత్నకుమారి, సుజాత, సౌజన్య, స్వర్ణలత. పలువురు అంగన్ వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నరు.

సిఐటియు నాయకులు అరెస్ట్ :
వ్యకిగత పుచి కత్తుపై విడుదల

అంగన్వాడి కార్యకర్తలు నిర్వహించిన రాస్తారోకోకు సిఐటియు నాయకులు బూర.సుబ్రమణ్యం, ఎం.పోలి నాయుడు,కె.వి. గోపాల్ రావు , సి హెచ్ జయ రావు, కె వి పి ఎస్ జిల్లా అద్యక్షులు జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్ సంఘీభావం తెలపటానికి వచ్చిన వీరిని అరెస్ట్ చేసి తొలుత గూడూరుపోలీస్ స్టేషన్ కి అక్కడ నుండి తాపసి పుడిలోని పోలీస్ శిక్షణ కేంద్రానికి తరలించి సాయంత్రం వరకు అక్కడే ఉంచి అనంతరం వ్యక్తిగత పూచి కత్తు పై విడుదల చేశారు. కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద అంగన్వాడి కార్యకర్తలు చేస్తున్న సమ్మె శిబిరానికి చేరుకుని టిడిపి నాయకులు కొల్లు రవీంద్ర మద్దతు తెలిపారు. **ప్రజాశక్తి-గన్నవరం :** అంగన్‌వాడీలు ఎర్ర చీరలు కట్టుకొని ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్ళం వెంకటేశ్వరరావు, రమా, బేతా, శాంతరజనీ, నాగలక్ష్మి, కనకదుర్గ, సాంబ రామారాజు, ఆజ్మీర్ వెంకటేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనేయులు, తాతాబ్బాయి, బుద్దవరం సర్పంచ్ బడుగు బలమ్మ, తదితరులు పాల్గొన్నారు. అలాగే గన్నవరం మండలం బుద్ధవరం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలను తెరిపించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తల్లులు పిల్లలు నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు నాయకులు మరియ దాసు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లి లక్ష్మీపురం సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. అంగన్‌వాడి వర్కర్ సీనియర్ నాయకురాలు వీట లేస్వరి అధ్యక్షత వహించగా వివిధ రంగాల నాయకులు మాట్లాడారు. సిఐటియు బంటు మిల్లి మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, సిఐటియు పెడన మండల కార్యదర్శి పంచలు నరసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు, సిపిఎం పార్టీ నాయకులు అజయ్ గోష్, చేనేత కార్మిక సంఘం నాయకులు గోరు రాజు, సిపిఎం నాయకులు వి గంగాధర్ పేర్లింగం, అంగన్వాడి నాయకులు కమల, శ్రీదేవి, సామ్రాజ్యం పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడు మెయిన్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి రవి, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు నళిని కుమారి, ఎం రేవతి, సెక్టార్ లీడర్ ఈ రమాదేవి, సిహెచ్ విజయలక్ష్మి, ఎం కనకరత్నం, సిఐటియు కష్ణా జిల్లా కమిటీ సభ్యులు నరేష్, రాజేష్, యు త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు వంటావార్పుతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు, జిల్లా కమిటీ సభ్యులు సురేష్ బాబు, మోపిదేవి మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బెజవాడ నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు బండి ఆదిశేషు, ధోనే సహదేవుడు, పోలా బత్తిన మోహన్ రావు పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం ఐసీడీఎస్ కార్యాలయం వద్ద నుండి రాజీవ్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు నిర్మల, జ్యోతి, నాగమణి, గాదె సుశీల, కె పాములమ్మ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడరూరల్:** అంగన్‌వాడిలు ఎర్ర చీరలతో ఐసిడిఎస్ కార్యాలయం నుంచి ర్యాలీగా నెహ్రూ చౌక్ వరకు నినాదాలు చేసుకుంటూ వెళ్లారు. అక్కడ నెహ్రూచౌక్ చుట్టూ నిలబడి తమకు న్యాయం చెయ్యాలని కోరుతూ నిరసన తెలియజేశారు. అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గుడివాడ అధ్యక్షురాలు యెండూరి గీత, సిపిఎం పార్టీ గుడివాడ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి, ఐద్వా నాయకురాలు పి.రజని, సెక్టార్ నాయకురాళ్లు నిర్మల, త్రివేణి, అరుణకుమారి, మేరి కుమారి, అమ్మాజి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి, మొవ్వ :** మొవ్వ ప్రధానరహదారిపై కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు శీలం నారాయణరావు, చల్లపల్లి మండల సిపిఎం సీనియర్ నాయకులు యద్దనపూడి మదు, మద్దుల బసవయ్య, ఉప్పలపు వెంకటాద్రి, ఘంటశాల మండల సిపిఎం పార్టీ కార్యదర్శి మేడంకి వెంకటేశ్వరరావు, కంచర్ల నాగరాజు, సిఐటియు నాయకులు కరీముల్లా, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు గొరిపర్తి శ్రీనివాస్ తదితరులు అంగన్‌వాడీల ఆందోలనకు సంఘీభావం తెలిపారు. **పామర్రు :** పామర్రులోని ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద అంగన్‌వాడీలు ఆందోళన నిర్వహించారు. అనంతరం అక్కడే భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమారాణి, సువర్ణలత, రత్నశ్రీ, పద్మజ, వాణి, జ్యోతి, చిన్నారి, గంగాధర్, ఐ.రాజు, ముళ్లపూడి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** మోపిదేవి మండల సిపిఎం కార్యదర్శి బండి ఆదిశేషు, సిఐటియు నాయకులు రాజశేఖర్ తదితరులు అంగన్వాడి సెంటర్ వద్ద శుక్రవారం పిల్లల తల్లులతో కలిసి నిరసన తెలియజేశారు.

మచిలీపట్నంలో...

మోపిదేవిలో...

గుడివాడలో...

ప్రభాస్ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి - గుడివాడ : ప్రభాస్ హీరోగా సలార్ మూవీ విడుదలైన సందర్భంగా ది నెక్స్ట్ థియేటర్స్ వద్ద ప్రభాస్ అభిమానులు కేక్ కట్ చేసి ప్రభాస్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ లంకదాసరి ప్రసాదరావు, నెక్స్ట్ థియేటర్స్ అధినేత రాము, ఆర్‌ఎంపీల సంఘం నేత సాగిరాజు ఉదయభాస్కర్ రాజు, ప్రభాస్ అభిమానులు రాజుల పాటి అజయ్, శ్యామ్, రాజులపాటి నాగ శివ, కష్ణ పగిడి పలువురు అభిమానులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్... ఎస్‌ఐగా ఎంపిక

ప్రజాశక్తి ఘంటసాల : ఘంటసాల పోలీసు స్టేషన్లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న గోవాడ నాని సురేంద్ర (నాని) ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ఎస్సై పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాదించి ఎస్సైగా ఎంపికైయ్యాడు. మచిలీపట్నంకు చెందిన నాని 2018లో ఎస్సై, కానిస్టేబుల్ ఎంపికకు పరీక్షలు వాయగా ఒక్క మార్కులో తేడాతో ఎస్సై పోస్టు తప్పిపోగా కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. కానిస్టేబుల్ శిక్షణ అనంతరం ఘంటసాల పోలీసు స్టేషన్లో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి విధులు నిర్వహిస్తున్నాడు. కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఎస్సై ఉద్యోగం సాధించాలని పట్టుదలతో ఇటీవల వెలువడిన నోటిఫికేషన్ లో పరీక్షలు రాయగా బుధవారం విడుదలైన పరీక్షా ఫలితాల్లో ఎస్సైగా ఎంపికైయ్యాడు.

తెలుగు వెలుగుకు 'చంద్రం' కృషి మరపురానిది

- మద్దుకూరి చంద్రం తెలుగు సాంస్కృతిక వికాస కేంద్రం ప్రారంభోత్సవంలో ప్రముఖులు

ప్రజాశక్తి..గన్నవరం : గన్నవరం శ్రీనగర్ కాలనీ లో డాక్టర్ మద్దుకూరి విజయకుమార్, డాక్టర్ ఉప్పులూరి స్వర్ణకుమారి ఆధ్వర్యంలో స్థాపించిన "మద్దుకూరి చంద్రం తెలుగు సాంస్కతిక వికాస కేంద్రం "ను అతిరధ మహారధుల సమక్షంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభకు.. రిటైర్డ్ హెచ్‌ఎం.దీవి జవహర్ లాల్ అధ్యక్షత వహించారు. విశాలాంధ్ర సంపా దకులు ఆర్‌వి రామారావు మాట్లాడుతూ... తెలుగు భాషా వికాసానికి పాటుపడాలన్నారు. మాతభాష రాకుండా మిగిలిన ఏ భాషల్లోనూ రాణించడం కష్టమన్నారు. చిన్నతనం నుంచే పిల్లలకు తెలుగులో రాయడం చదవడం, అలవాటు చేయాలన్నారు. దీనికి తల్లిదండ్రులు కషి చేయాలన్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకుడు అయిన మద్దుకూరి చంద్రం తెలుగు భాషా వ్యాప్తికి విశేష కృషి చేశారన్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు, గురజాడ అప్పారావు వారసులుగా మనం తయారు కావాలన్నారు. వామపక్ష పత్రికలు కార్పొరేటుకు ప్రత్యామ్నాయ మీడియాను ముందుకు తెస్తున్నా యన్నారు. అనంతరం పాఠశాలల గ్రంథాలయాలకు పిల్లల తెలుగు పుస్తకాల పంపిణీ చేసారు. మద్దుకూరి చంద్రం జీవిత సాఫల్య సేవా పురస్కారం గ్రహీత తరిమెల అమర్నాథరెడ్డి (అనంతపురం జిల్లాలో రక్తదానాన్ని మహోద్యమంగా మార్చిన సేవా మూర్తి.)కి మద్దుకూరి చంద్రం పురస్కారాన్ని చంద్రం కుమార్తె మంజరి చేతుల మీదుగా అందజేశారు. కరోనా విపత్కర పరిస్థితులలో ఆపన్నులకు సేవలందించిన పుచ్చలపల్లి సుందరయ్య రెడ్ వాలంటీర్ దళానికి బహుమతి ఇచ్చారు. మద్దుకూరి విజయ చంద్రహాస్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. మద్దుకూరి వినయ్ చంద్రశేఖర్, చంద్ర కిరణ్ హాజరయ్యారు. తొలుత కూచిపూడి నత్య ప్రదర్శన మద్దుకూరి మధు మహిత (విజయ కుమార్, స్వర్ణ కుమారి గార్ల మనుమరాలు) ఇచ్చి ఆహుతులను అలరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మద్దుకూరి విజయ కుమార్, డాక్టర్ ఉప్పులూరి స్వర్ణకుమారి, సుందరయ్య రెడ్ వాలంటీర్స్ కన్వీనర్ బ్రహ్మచారి పాల్గొన్నారు.

అమర్నాథరెడ్డికి చంద్రం అవార్డు
బహుకరిస్తున్న మద్దుకూరి కుటుంబ సభ్యులు

బంటుమిల్లి మండలం కొమ్మారెడ్డి పాఠశాలలో...

సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలంలో కొమ్మారెడ్డిలో ఘనంగాసెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ కోమ్మరెడ్డి కిషోర్, కరస్పాండెంట్ శ్రావణి కే ఎస్ వి జి శోభ కేక్ కటింగ్ చేసి విద్యార్థిని విద్యార్థులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం ఒక్కటేనని ఎవరు ఎవరిని బాధ పెట్టకూడదన్నారు. ఏసు పుట్టుక గురించి చిన్నారులు ప్రదర్శించిన నాటిక ఆకట్టుకుంది. **ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక గుడ్ మెన్ పేటలోని వేసేపోగు జాకబ్ లవ్ అండ్ కంపాషన్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ ను పురస్కరించుకొని విద్యార్థులకు చిన్నారులకు దుస్తులను సామాజికవేత్త డాక్టర్ మాచర్ల రామకష్ణ (ఆర్ కె), టిడిపి ఇన్చార్జి వెనిగండ్ల రాము పంపిణీ చేశారు. అనంతరం సెమీ క్రిస్మస్ కేకును కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తులసి, ఏసుపాదం, వేశపోగు జాకబ్ టీం సభ్యులు హన్న, మామిళ్ళ యేసు రత్నం, చంద్రశేఖర్, కందుల రాజు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.అలాగే స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లు శ్యాంబాబు, విలియములు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ కేకును ఆర్డీవో పద్మావతి, తహసిల్దార్ ఆంజనేయులు కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయం ఏవో బాలాజీ, రజనీకాంత్, మండల ఆర్ ఐ నాగబాబు, వీఆర్వోల సంఘం అధ్యక్షుడు గోడపాటి లక్ష్మణరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** నిరుపేదల సేవలోనే నిజమైన సంతప్తి లభిస్తుందని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ - పురిటిగడ్డ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ అన్నారు. శుక్రవారం చల్లపల్లి మండలం పురిటిగడ్డలో ఐవీఎం కార్యాలయం వద్ద వద్ధులు, వితంతువులకు వస్త్రదానం చేశారు. మండల పరిధిలోని పురిటిగడ్డ, నడకుదురు, యార్లగడ్డ, నిమ్మగడ్డ గ్రామాలకు చెందిన 90 మందికి సెమీ క్రిస్మస్ సందర్భంగా ఐవీఎం డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ - రోజా దంపతులు నూతన వస్త్రాలు, నిత్యావసర సరుకులు సహాయంగా అందచేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వేములపల్లి విజయ, సోఫీ పాల్గొన్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ :** మచిలీపట్నంలోని స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్లో బొర్రా నరేష్ ఫంక్షన్ హాల్ నందు ఆర్.సి.యం పాఠశాల పూర్వ విద్యార్థులు 1965 సంవత్సరపు బ్యాచ్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు అందరూ ఫ్రెండ్స్ క్రిస్మస్ సెలబ్రేషన్ పేరుతో సెమీ క్రిస్మస్ వేడుకలు స్నేహితులు, కుటుంబ సభ్యులు నడుమ ఆనందంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్సీఎం స్కూల్ రెవ.ఫాదర్ స్వామి నాదం పాల్గొన్నారు. ఆర్.సి.యం స్కూల్ పూర్వ విద్యార్థులు కొనకళ్ళ జగన్నాథ రావు (బుల్లయ్య), బోర్ర నటేష్ బాబు, అబ్రహం, చిరంజీవి పాల్గొన్నారు.

అవనిగడ్డ డిగ్రీ కళాశాలకు బి ప్లస్‌ప్లస్ గ్రేడ్

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నాకు బందం బి ప్లస్ ప్లస్ గ్రేడ్ 2.96 సిజిపిఏ వచ్చినందుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఈ నెల14,15 తేదీలలో నాకు బందం పర్యటనకు వచ్చిందని, ఆ రెండు రోజులు కళాశాలలో గత ఐదు సంవత్సరాలుగా ఉన్న పనితీరు సాధించిన ఫలితాలు కళాశాల అభ్యున్నతి పరిశీలించి గ్రేడ్ ఫలితాలు ప్రకటించారన్నారు.

చల్లపల్లిలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారం నారాయణరావు నగర్ 68వ బూతులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోర్ల. రాంబాబు, కష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు క్లస్టర్ ఇంచార్జ్ మోర్ల. శివ, మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ ఇబ్రహీం, నారాయణరావు నగర్ మసీద్ ప్రెసిడెంట్ షరీఫ్, పట్టణ ప్రధాన కార్యదర్శి అనగాని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ శాంతి సామరస్యంతో జీవించాలి : చుక్కపల్లి

ప్రజాశక్తి-వన్‌టౌన్: ప్రతి ఒక్కరూ శాంతి, సామరస్యంతో మెలుగుతూ జీవించాలని పాపులర్ షు మార్ట్ గ్రూప్ సంస్థల చైర్మన్ చుక్కపల్లి అరుణ్ కుమార్ తెలిపారు. వన్‌టౌన్ పాతబస్తీ, వించిపేటలోని సిఎస్ఐ చర్చి కమ్యూనిటీహాల్‌లో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ దళిత జాగతి సేన (ఏపిడిజెఎస్) ఆధ్వర్యంలో కాసాని గణేష్ బాబు అధ్యక్షతన శాంతి సామరస్య సభ ఘనంగా జరిగింది. అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ,, సంఘంలోను, గ్రామాలలోను, పట్టణాలలోను, రాష్ట్రాలు, దేశాన్ని, శాంతి సామరస్యంగా ప్రతి ఒక్కరు కోరుతూ జీవించాలన్నారు. అలాగే ప్రస్తుత తరుణంలో జరుగుతున్న ఇజ్రాయిల్, పాలస్తీనా యుద్ధాలు వలన సామాన్య ప్రజల జీవితాలు నాశనం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దలు, చిన్నపిల్లల వరకు వేల మంది ప్రజలు మరణిస్తున్నారని, ఇది చాలా బాధాకరమన్నారు. ఇలాంటి చర్యలను ప్రతి ఒక్కరూ ముక్త కంఠంతో ఖండించాలన్నారు. స్థానిక కార్పొరేటర్లు శిరంశెట్టి పూర్ణచంద్రరావు, బోయి సత్యబాబులు మాట్లాడుతూ ప్రతి దేశం సామరస్యంగా జీవించాలని, అందరూ ప్రపంచ శాంతిని కోరుతూ, యుద్ధాలు వద్దు-ప్రపంచ శాంతి ముద్దని ప్రపంచ శాంతి వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయా రాజకీయ పార్టీల నాయకులు, సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడియ, దళిత, దళిత క్రైస్తవ, మైనార్టీల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ పేటేటి రాజశేఖర్, జనసేన పార్టీ నగర నాయకులు సోమి గోవిందు, టిడిపి అధికార ప్రతినిధి శిరంశెట్టి నాగేంద్ర, స్థానిక సంఘ పెద్దలు పేటేటి రాజమోహన్, మంద నాగేశ్వరరావు, ఏపీడీజీఎస్ మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు కూర ఝాన్సీ, ముస్లిం మైనార్టీల నాయకులు అబ్దుల్ రజాక్, విద్యార్థి నాయకులు కూర జాన్‌బాబు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్, కోశాధికారి అనకాపల్లి కనకరాజు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం స్థానిక పేద మహిళలకు పాపులర్ షుమార్ట్ గ్రూప్ సంస్థల సౌజన్యంతో చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది.

సభలో పాల్గొన్న చుక్కపల్లి అరుణ్ కుమార్, కార్పొరేటర్లు

ఫల, పుష్ప ప్రదర్శన ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఎస్‌విఆర్ ఈవెంట్స్ అధ్వర్యంలో నగరంలోని సిద్ధార్థ హెూటల్ మేనేజ్మెంట్ కళాశాలలో శుక్రవారం ఫల, పుష్ప ప్రదర్శన ప్రారంభమైనది. ఈ ప్రదర్శనను ఎన్‌ఆర్ఐ మెడికల్ కళాశాల మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. కె.మస్తాన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మెట్రో నగరాల్లో ఎక్కువగా ఇటువంటి ప్రదర్శన లు ఉంటాయని, విజయవాడలో కూడా ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను అభినందించారు. ఆర్గనైజర్ గరిమెళ్ళ జానకి రామయ్య మాట్లాడుతూ నగరవాసులకు పుష్పాలు వాటి ప్రాధాన్యత, ఆలాగే ఫలాలు అన్ని రకాలు ప్రదర్శనగా ఉంచనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు స్వయంగా ప్రదర్శనలో మొక్కలను ఏర్పాటు చేయనున్నారని తెలిపారు.వరుసగా ఈ ఏడాది నాలుగవ సారి ఈ ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు.నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రదర్శన ఈ నెల 27 వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో షేక్ జాన్సీ,ఎస్.జోషి, ప్రకాష్, రఫి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దుర్గగుడిలో సెక్యురిటీ గార్డ్ సస్పెన్షన్

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడిలో ఈ నెల 20వ తేదీ బుధవారం యాత్రికులు తెచ్చిన చీరని గుడిలో క్యూ లైన్ల నిర్వహణలో ఉన్న లేడీ సెక్యూరిటీ గార్డ్ అమ్మవారి దగ్గరికి ఆ చీర చేరకుండానే ఆ చీరను తీసుకోవడం జరిగింది. ఈ విషయం పలు సామాజిక మాధ్యమాలలో ప్రచారం జరిగిన నేపథ్యంలో ఈ అంశంపై ఆలయ అధికారులు ఈ విషయాన్ని పూర్తిగా పరిశీలించి లేడీ హోమ్‌గార్డును విధుల నుండి పూర్తిగా నిలుపుదల చేసినట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

ఆకట్టుకున్న గణితశాస్త్ర నమూనాలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యార్థుల్లో దాగివున్న సజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్, మాథ్స్ ప్రదర్శనలు దోహదపడతాయని ఎస్.కే.పి.వి.వి హిందూ హైస్కూల్ కార్యదర్శి కే.ఎల్.వి. మోహన్‌రావు చెప్పారు. పాఠశాల ఆవరణలో గణిత శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు పర్యవేక్షణలో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు సందడి వాతావరణంలో నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ఏర్పాటుచేసిన గణిత శాస్త్ర నమూనాలు, ఎగ్జిబిట్స్ విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తొలుత ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన మోహనరావు మాట్లాడుతూ విద్యార్థులు గణితం పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. ప్రణాళిక బద్ధంగా అర్థం చేసుకుంటే ఘణిత శాస్త్రం అత్యంత సులువైన పాఠ్యాంశమన్నారు. పాఠశాలలోని సీనియర్ గణిత శాస్త్ర ఉపాధ్యాయుని శ్రీరామ్ ఇందిరను గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయుల ప్రతినిధి సిహెచ్ రాజశేఖర్, గణిత శాస్త్ర సీనియర్ ఉపాధ్యాయులు జే. ఆనంద కుమార్, మహంకాళి కాలేశ్వరశర్మ, ఎస్. శ్రీనివాసరావు, దనలక్ష్మి, శశికళ, జే. ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

విద్యార్థులు గణితంపై పట్టు సాధించాలి

ఇంటర్ బోర్డు పర్యవేక్షణాధికారి రవికుమార్

ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యార్థులు ఇష్టంతో గణితంపై మక్కువ పెంచుకుని అభ్యసిస్తే ఉన్నతస్థాయికి చేరుకోవచ్చని ఇంటర్మీడియట్ బోర్డు ఉమ్మడి కృష్ణా జిల్లా పర్యవేక్షణాధికారి పీ. రవికుమార్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల గణిత శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా రెండు రోజుల పాటు చేపట్టిన జాతీయ గణితశాస్త్ర దినోత్సవాలు విజయవంతంగా ముగిశాయి.

ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం జరిగిన ముగింపు సభకు రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు భయంతో గణితానికి దూరమవుతున్నారన్నారు. గణితంపై మక్కువ పెంచుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. గణితంపై పట్టు సాధిస్తే జీవితంలో అనుకున్న లక్ష్యాలను త్వరగా సాధించవచ్చన్నారు. ముఖ్యంగా ఏ రంగంలో విజయం సాధించాలన్నా గణితం అండగా ఉంటుందన్నారు. సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అధ్యక్షత వహించగా ఎస్ఆర్ఎస్వీ బీఈడీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏఎస్ కనకదుర్గ, విభాగాధిపతి పఠాన్ కల్మాబేగం, స్టాటిస్టిక్స్ అధ్యాపకులు శేషుబాబు, రీసెర్చ్ సెల్ డైరెక్టర్ డాక్టర్ కే రామకష్ణ, ఫైన్ డైరెక్టర్ ఎన్ శ్రీహరి పాల్గొన్నారు. ప్రముఖ గణితశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ప్రఖ్యా సత్యనారాయణశర్మను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా క్విజ్, ట్రెజర్ హంట్, డ్రాయింగ్, గ్రీటింగ్ కార్డ్, క్రియేటివ్ రైటింగ్, గణిత అంత్యాక్షరి అంశాల్లో పోటీల విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందించారు.

31న సికె కన్వెన్షన్‌లో న్యూ ఇయర్ వేడుకలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: మంగళగిరిలోని సికె కన్వెన్షన్‌లో ఐకా ఆధ్వర్యంలో ఈ నెల 31న న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించనున్నట్లు ఐకా సీఈవో డి.జయదుర్గ తెలిపారు. ఈ వేడుకలకు గాయకుడు రాహుల్ సిప్ గంజ్ హాజరుకానున్నట్లు చెప్పారు. గుణదలలోని హోటల్ హయ్యత్ ప్లేస్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆస్కార్స్ ఫెర్‌ఫార్మర్ రాహుల్ సిప్ గంజ్ పాల్గొని పోస్టర్ ఆవిష్కరించారు. జయదుర్గ మాట్లాడుతూ వేడుకల్లో రాహుల్ సిప్ గంజ్ సహా 13 మంది మ్యూజికల్ బృందంతో న్యూ ఇయర్ వేడుకలు అత్యంత ఉత్సాహంగా, అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. తమ సంస్థ తెర వెనుక పనిచేసిన కళాకారులను కూడా పరిచయం చేసేందుకు రాహుల్ సిప్ గంజ్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. రాహుల్ సిప్ గంజ్ మాట్లాడుతూ తెలుగు పాటకు ఆస్కార్ అవార్డు రావడంపట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఇది తెలుగు జాతికి గర్వకారణమన్నారు.

నేడు 'వ్యూహం' ప్రీ రిలీజ్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: జగన్ ఆలోచనా విధానం నచ్చింది కాబట్టే సినిమాలు తీస్తున్నానని దర్శకులు రాంగోపాల్ వర్మ వ్యాఖ్యానించారు. 2009 నుంచి 2019 ఎన్నికల వరకు జగన్‌కు సంబంధించిన అన్ని ఘట్టాలు వ్యూహం సినిమాలో ఉండనున్నట్లు దర్శకులు రాంగోపాల్ వర్మ తెలిపారు. చంద్రబాబు అరెస్ట్, వివేకా హత్య వంటి సన్నివేశాలు ఎంతో ఆసక్తికరంగా ఉండబోతున్నట్లు చెప్పారు. చిత్రంలో చంద్రబాబు, పవన్, చిరంజీవి, షర్మిల, సోనియా, రాహుల్ , పాత్రలు ఉంటాయి స్పష్టం చేశారు. ఇందిరాగాంధీ స్టేడియంలో శనివారం నిర్వహించనున్న వ్యూహం సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఏర్పాట్లను దర్శకులు రాంగోపాల్ వర్మ, చిత్ర నిర్మాత దాసరి కిరణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా రాంగోపాల్ వర్మ మాట్లాడుతూ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కి వైసీపీ నాయకులు ఎమ్మెల్యేలు అందరూ వస్తారని చెప్పారు. ఈనెల 29న సినిమాను రిలీజ్ చేయనున్నట్లు చెప్పారు. వ్యూహం రాజకీయ వ్యూహం కోసం తీయలేదన్నారు. చంద్రబాబు అరెస్ట్, వివేకా హత్య వంటి సన్నివేశాలు ఎంతో ఆసక్తికరంగా ఉండబోతున్నట్లు చెప్పారు. 2009 నుంచి 2019 ఎన్నికల వరకు జగన్ కు సంబందించిన అన్ని ఘట్టాలు సినిమాలో ఉండనున్నట్లు తెలిపారు. చిత్రం లో చంద్రబాబు, పవన్, చిరంజీవి , షర్మిల, సోనియా, రాహుల్ పాత్రలు ఉంటాయన్నారు. జనవరి నెలలో వ్యూహంకి కొనసాగింపుగా 'శపథం' రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించారు. శపథంలో జగన్ సీఎం ఆయ్యక ఆయన ఫెయిల్యూర్స్, సక్సెస్‌లు ఉండనున్నట్లు తెలిపారు. సినిమాలకు ఎన్నికల కోడ్ అడ్డు రాదన్నారు.

ఆటో ఎక్స్‌పో ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

రెడ్ ఎఫ్ఎం అధ్వర్యంలో నగరంలోని ట్రెండ్ సెట్ మాల్‌లో ఆటో ఎక్స్‌పో శుక్రవారం ప్రారంభమైంది. ప్రదర్శనను ఎన్‌టిఆర్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఎం.పురెంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల బ్రాండ్ ల బైక్, స్కూటర్, ఎలక్ట్రిక్ స్కూటర్, కార్స్, ఈ ఎక్స్పో లో ఉన్నాయని అన్నారు.ఈ అవకాశాన్ని నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు. రెడ్ ఎఫ్ఎం 93.5 సంస్థ ఇటువంటి ప్రదర్శన ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ హెడ్ క్రాంతి కుమార్, ఆర్.జె.సుధాకర్, ఇస్మార్ట్ స్వీటీ, అనన్య, ట్రెండ్ సెట్ మాల్ ఇంఛార్జి జగన్ పాల్గొన్నారు.

ఎల్‌బిఆర్‌సిఇలో అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి-మైలవరం

స్థానిక లక్కిరెడ్డి బాల్రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఐసిసి ఐఎన్ఎస్-2023 అంతర్జాతీయ కాన్ఫరెన్స్ శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బుద్ధచంద్రశేఖర్ చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ న్యూఢిల్లీ మాట్లాడుతూ ఏ దేశమైనా రీసెర్చ్‌లో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తేనే తగిన విలువ భావితరాల వారికి సరైన మార్గం చూపించిన వారమవుతామన్నారు. కరోనా తర్వాత మన దేశం డిజిటల్ రంగంలో ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాలు కలిగిన దేశంగా గుర్తింపు పొందింది అన్నారు. కళాశాలల వ్యవస్థాపకుల ఆలోచన విధానమే విద్యా వ్యవస్థను దానికి అనుగుణంగానే అధ్యాపకులు విద్యార్థులు నడుచుకుంటారన్నారు. లక్కిరెడ్డి బాల్ రెడ్డి ఆలోచన విధానమే మైలవరం ప్రాంతానికి ప్రాణం పోసిందన్నారు. ప్రతి ఒక్కరూ మంచి ఆలోచన విధానం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కుమార్ డైరెక్టర్ ఎన్‌టిటిటిఆర్, కళాశాల గౌరవ చైర్మన్ లక్కిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి, కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.